ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -173 పేజీలు - 08 వెల - 04/- బుధవారం 16 ఏప్రిల్ 2025

## సోనియా, రాహుల్ గాంధీపై
# ఈడీ ఛార్జిషీట్




**మనీలాండరింగ్ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ**

**కాంగ్రెస్ పార్టీ ఓవర్సీస్ యూనిట్ చీఫ్ శామ్ పిట్రోడా పేరును కూడా చేర్చిన ఈడీ**

**ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ**

**,న్యూఢిల్లీ ఏప్రిల్ 15 ఆంధ్ర ప్రగతి:** నేషనల్ హెరాల్డ్ మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఈ ఛార్జిషీట్‌లో కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను పేర్కొంది. ఇదివరకే ఈ కేసుతో సంబంధం ఉన్న ఆస్తుల స్వాధీనానికి ఈడీ నోటీసులు జారీ చేసింది.తాజాగా కాంగ్రెస్ ఎంపీలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో పాటు

మిగతా 2లో

## ఎస్సీ వర్గీకరణ కు
# ఆర్డినెన్స్ ..!





## రూ.617 కోట్లతో అసెంబ్లీ నిర్మాణం రూ.786 కోట్లతో హైకోర్టు భవన నిర్మాణం

- నిర్మాణ పనులను ఎల్1 బిడ్డర్‌కు అప్పగింత
- విశాఖలో ఐటి విస్తరణకు పెద్దపీట
- టిసిఎస్‌కు 21.66 ఎకరాల కేటాయింపు
- 30 మెగావాట్ల సామర్థంతో 2 హైడల్ ప్రాజెక్టుల నిర్మాణం
- ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు

అమరావతి, **ఏప్రిల్ 15, ఆంధ్ర ప్రగతి** ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన ఏపీ కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఎస్సీ వర్గీకరణ ముసాయిదా ఆర్డినెన్స్‌కు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ.617 కోట్లతో అసెంబ్లీ, రూ.786 కోట్లతో హైకోర్టు భవన నిర్మాణాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. నిర్మాణ పనులను ఎల్1 బిడ్డర్‌కు అప్పగించాలని నిర్ణయించింది. స్టేట్ సెంటర్ ఫర్ క్లైమేట్ ఇన్ సిటీస్ వ్యవస్థల ఏర్పాటును ఆమోదించింది. పట్టణ ప్రాంతాల్లో వరద నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.

మిగతా 2లో



## రాష్ట్ర స్వయంప్రతిపత్తిపై
# సూచనలకు కమిటీ

స్టాలిన్ కీలక నిర్ణయం...

గవర్నర్‌తో విభేదాల నేపథ్యంలో స్టాలిన్ ప్రభుత్వం నిర్ణయం

స్వయంప్రతిపత్తి కోసం తీసుకోవాల్సిన చర్యలను సిఫార్సు చేయనున్న కమిటీ

పెండింగు బిల్లులపై సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో స్టాలిన్ ప్రభుత్వం నిర్ణయం

2లో

## హెలికాప్టర్ విండో షీల్డ్‌కు క్రాక్ ఘటనపై విచారణకు ఆదేశించిన ప్రభుత్వం



6లో

## మద్యం కుంభకోణం ఆరోపణల కేసులో
# విజయసాయిరెడ్డికి సిట్ నోటీసులు



అమరావతి, **ఏప్రిల్ 15 ఆంధ్ర ప్రగతి:** మద్యం కుంభకోణం ఆరోపణల కేసులో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి సిట్ నోటీసులు ఇచ్చింది. ఈ నెల 18న విజయవాడ సీపీ కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని పేర్కొంది. వైసీపీ హయాంలో లిక్కర్ స్కామ్ జరిగిందని కూటమి ప్రభుత్వం ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా దర్యాప్తునకు సిట్‌ను ఏర్పాటు చేసింది.ఇక మద్యం కుంభకోణంపై సిట్ ఇప్పటికే కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ఇళ్లు,

మిగతా 2లో

## ప్రభుత్వ కాలేజీల్లో మార్కులు రావనే
# అపోహను చెరిపేశారు



**: మంత్రి నారా లోకేశ్**

**ఇటీవల ఇంటర్ రిజల్ట్స్ విడుదల**

**ప్రభుత్వ కాలేజీల్లో మెరుగైన ఫలితాలు**

**ఉండవల్లి నివాసంలో షైనింగ్ స్టార్స్-2025 కార్యక్రమం**

**52 మంది విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, ల్యాప్ టాప్స్ బహూకరించిన లోకేశ్**

అమరావతి **ఏప్రిల్ 15 ఆంధ్ర ప్రగతి:** ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివి ఇంటర్మీడియట్‌లో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ కళాశాలల్లో చదివితే మంచి మార్కులు రావనే అపోహను తొలగించి, ప్రభుత్వ విద్య గౌరవాన్ని నిలిపారని ఆయన విద్యార్థులను ప్రశంసించారు.

మిగతా 2లో

## ఈ యేడు విస్తారంగా వర్షాలు

ప్రజలకు వాతావరణశాఖ తీపి కబురు



న్యూఢిల్లీ, **ఏప్రిల్ 15 ఆంధ్ర ప్రగతి:**-దేశ రైతులు, ప్రజలకు భారత వాతావరణ శాఖ తీపికబురు చెప్పింది. ఈ ఏడాది వర్షాలు విస్తారంగా కురుస్తాయని తెలిపింది. నైరుతి రుతుపవనాల సీజన్‌లో వర్షాలు విస్తారంగా కురుస్తాయని చెప్పింది. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు సాధారణం కంటే ఎక్కువగానే వర్షాపాతం నమోదవుతుందని మంగళవారం అంచనా వేసింది. మొత్తం సీజన్‌లో ఎల్ నినో పరిస్థితుల అవకాశాన్ని తోసి పుచ్చింది.

మిగతా 2లో

## పార్టీ గీత దాటితే
# ఊరుకునేది లేదు..!

- మంత్రివర్గ విస్తరణ అధిష్టానం పరిధిలో ఉంది
- సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి
- హైదరాబాద్ వీడి గ్రామాలకు తరలి వెళ్లాల్సిందే
- సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండండి
- విపక్షాల దు ష్ప్రచారాన్ని తిప్పికొట్టండి
- పార్టీ ఎమ్మెల్యేలకు సిఎం రేవంత్ సూచన



హైదరాబాద్, **ఏప్రిల్ 15 ఆంధ్ర ప్రగతి:** రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ నేపథ్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేస్తున్న వ్యాఖ్యలు దుమారం రేపుతున్న వేళ...ఎమ్మెల్యేలకు సిఎం రేవంత్ రెడ్డి సున్నితంగా హెచ్చరిక చేశారు. ఎవ్వరు కూడాలైన్ దాటి మాట్లాడవద్దని అన్నారు. మంత్రివర్గ విస్తరణ అన్నది అదిష్టానం నిర్ణయమని కూడా స్పష్టం చేశారు. మిగతాది 2లో...



## నిబంధనలను ఉల్లంఘించే
# మిల్లర్లను ఉపేక్షించం

**ధాన్యం సకాలంలో మద్దతు ధరలకు కొనాల్సిందే**

**ధాన్యం కొన్న 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు**

**పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్**

విజయవాడ, **ఏప్రిల్ 15 ఆంధ్ర ప్రగతి:** రైతుకు కష్టం.. నష్టం కలిగితే సహించేది లేదని.. నిబంధనలు ఉల్లంఘించే మిల్లులను డీ ట్యాగ్ చేస్తామని.. చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే ఇతర జిల్లాల మిల్లర్ల ద్వారా సేకరిస్తామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.

మిగతా 2లో

# ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ కు ఆమోదం

(మొదటి పేజి తరువాయి)

విశాఖలోని ఐటీ-హిల్ -3 పైన టీసీఎస్‌కి 21.66 ఎకరాలు, ఉరుస క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కి 3.5 ఎకరాలు కేటాయిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఉరుస క్లస్టర్‌కు కాపులుప్పాడలో 56 ఎకరాల భూమిని కేటాయింపునకు అంగీకరించింది. బలిమెల, జోలాపుట్ రిజర్వాయర్ల వద్ద చేపట్టాల్సిన హైడల్ ప్రాజెక్టులకు సంబంధించిన నిర్మాణాలపై ఒడిశా పవర్ కన్సార్టియమ్‌కు కూడా రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. 30 మెగావాట్ల సామర్థ్యంతో 2 హైడల్ ప్రాజెక్టుల నిర్మాణం కోసం జలవనరుల శాఖ చేసిన ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదం ఇచ్చింది. వివిధ ప్రాంతాల్లో పవన విద్యుత్, సౌర విద్యుత్ ఎ÷-లాట్ల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం ఇచ్చింది. సచివాలయంలో జరిగిన భేటీలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలను మంత్రిమండలి చర్చించి ఆమోదించింది. ఎస్సీ వర్గీకరణ , సీఆర్డీఏ, అసెంబ్లీ, హైకోర్టు నూతన భవనాలు వంటి 24 ప్రధాన అంశాలే అజెండాగా క్యాబినెట్ చర్చలు జరిపింది ఈ సందర్భంగా పలు అంశాలకు సంబంధించి మంత్రిమండలి ఆమోదం తెలిపింది.జాతీయ ఎస్సీ కమిషన్ నుంచి వచ్చిన ఎస్సీ వర్గీకరణ నివేదికపై మంత్రివర్గంలో పూర్తిస్థాయి చర్చ జరిగింది. ఎస్సీ వర్గీకరణకు సంబంధించి రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్‌ను చంద్రబాబు సర్కార్ నియమించిన సంగతి తెలిసిందే. ఆయన ఇచ్చిన నివేదికను ఏపీ శాసనసభలో ఆమోదించి జాతీయ ఎస్సీ కమిషన్‌కు పంపించారు. దాన్ని పరిశీలించిన జాతీయ ఎస్సీ కమిషన్ తిరిగి ఏపీ ప్రభుత్వానికి నివేదించింది. దీనిపై చర్చించిన మంత్రులు ఎస్సీ వర్గీకరణపై ఆర్డినెన్స్ జారీ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అలాగే సీఆర్డీఏ 46వ అథారిటీ-నిర్ణయాలకు సైతం మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మరోవైపు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, హైకోర్టు శాశ్వత భవనాల టెండర్ల అంశాలపైనా మంత్రులు పూర్తిస్థాయిలో చర్చించి ఆమోదం తెలిపారు. ఎల్ వన్‌గా నిలిచిన సంస్థలకు లెటర్ ఆఫ్ యాక్సెప్టెన్స్ ఇచ్చేందుకు క్యాబినెట్ అంగీకరించింది. అలాగే రూ.30,667 కోట్ల పెట్టుబడులతో 16 సంస్థల ఏర్పాటుకు ఇటీవల పెట్టుబడుల ప్రోత్సాహక మండలి5వ సమావేశంలో నిర్ణయించారు. వీటి ద్వారా 32,133 మందికి ఉద్యోగాలు వస్తాయని అంచనా వేస్తున్నారు. కాగా, ఈ పనులకు కూడా ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. మంత్రివర్గ నిర్ణయాలను నిమ్మల రామానాయుడు మీడియాకు వివరించారు. త్వరలోనే డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేస్తామన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలోగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. ఈ నెల 26న మత్స్యకార భరోసా సాయం కింద లబ్ధిదారులకు రూ.20వేలు పంపిణీ చేస్తామన్నారు. రాష్ట్రంలో టీసీఎస్ విస్తరణకు భూమి కేటాయించాలని నిర్ణయించాం. ఐటీని విస్తరించేందుకు మంత్రి లోకేశ్ ప్రయత్నిస్తున్నారు. భూగర్భ కేబుల్ వ్యవస్థ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నాం. గుంటూరులో ఈఎస్ఐ ఆస్పత్రికి ఉచితంగా భూమి ఇవ్వాలని నిర్ణయించాం. గ్రేహౌండ్స్ విభాగానికి కొత్తవలసలో భూమి కేటాయిస్తాం. రాష్ట్ర వ్యాప్తంగా మంచి రోడ్లు వేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. తెదేపా అధికారంలోకి వచ్చిన తర్వాతే ప్రజలకు సామాజిక న్యాయం జరిగిందని నిమ్మల రామానాయుడు తెలిపారు. సామాజిక న్యాయం కోసం టీడీపీ పని చేసింది.. ఇప్పుడు ఎన్డీయే కూడా కట్టు-బడి ఉందన్న ఆయన.. ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ కు కేబినెట్ ఆమోదం తెలిపింది.. జనాభా ప్రాతిపదికన ఎస్సీ వర్గీకరణ జరిగింది.. ఆర్డినెన్స్ రెండురోజుల్లో వస్తుంది.. ఆ తర్వాత డీఎస్సీ నోటిఫికేషన్ వస్తుందన్నారు.. ఇక, ఎన్డీఏ కూటమి వేట నిషేధ సమయంలో మత్స్య కారుల సాయాన్ని పది వేల నుంచి 20 వేలకు పెంచుతూ కేబినెట్ నిర్ణయం తీసుకుందంటూ మత్స్యకారులకు శుభవార్త చెప్పారు మంత్రి నిమ్మల.. ఈ నెల 26వ తేదీన మత్స్యకారులకు రూ.20 వేల చొప్పు సాయాన్ని సీఎం చంద్రబాబు నాయుడు అందిస్తారని తెలిపారు.. ఐటీ-సెక్టార్ కి భూములు ఇచ్చే విషయంలో విధానాలు సరళంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నాం.. రాజధాని పనులు త్వరితగతిన ప్రారంభించేలా కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు మంత్రి నిమ్మల రామానాయుడు.. రాష్ట్రంలో వైసీపీ కులాలు.. మతాలు.. ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తోందని మండిపడ్డారు.. మాజీ సీఎం వైఎస్ జగన్ సారథ్యంలో మతాల మధ్య చిచ్చు పెట్టే కార్యక్రమం జరుగుతోంది. వక్ఫ్ బిల్ పేరుతో ముస్లిం.. పాస్టర్ పేరుతో -క్రైస్తవులు.. గో మరణాల పేరుతో హిందువులను రెచ్చగొట్టాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.. రాజ్యసభ లో వక్ఫ్ సవరణ బిల్లుకు అనుకూలంగా ఓటు- వేసి.. బయటకు వచ్చి డబుల్ స్టాండ్ రాజకీయం చేశారని దుయ్యబట్టారు. డిక్లరేషన్ ఇవ్వడానికి నిరాకరించిన వ్యక్తి టీటీడీపై మాట్లాడతారు... భూమన చరిత్ర ఎవరికి తెలియదు.. ఆయన నాస్తికుడు.. ఐదేళ్ల వైసీపీ పాలనలో గోవులు చనిపోవడంపై నిన్న టీటీడీ ఈవో వివరించారిన తెలిపారు మంత్రి నిమ్మల. ఎస్సీ ఉపవర్గీకరణకు కేబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. ఎస్సీ ఉపవర్గీకరణలో 200 పాయింట్ల రోస్టర్ అమలుకు కేబినెట్ నిర్ణయం తీసుకుందని చెప్పారు. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల ఫలాలు సమానంగా అందేలా చర్యలు తీసుకుంటాం. ఎస్సీ ఉపవర్గీకరణ కింద గ్రూప్-1లో 12 ఉపకులాలకు 1శాతం రిజర్వేషన్ రానుంది. గ్రూప్-2లో 18 ఉపకులాలకు 6.5 శాతం రిజర్వేషన్ అమలు కానుంది. గ్రూప్-3లో 29 ఉపకులాలకు 7.5 శాతం రిజర్వేషన్ వర్తించనుంది. అన్ని జిల్లాల్లో ఈ ఆర్డినెన్స్ అమల్లోకి వస్తుందని తెలిపారు. రాష్ట్రంలో మతకలహాలు సృష్టించాలని కుట్రలు చేస్తున్నారని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించేందుకు అనేక కుయుక్తులు పన్నుతున్నారని ఆరోపించారు. తితిదే ఛైర్మన్‌గా పని చేసిన వ్యక్తి చాలా జాగ్రత్తగా మాట్లాడాలి. తితిదేపై బురద జల్లి ప్రభుత్వానికి చెడ్డపేరు తేవాలని వైకాపా నేత భూమన కరుణాకర్ రెడ్డి ప్రయత్నిస్తున్నారు. తితిదేపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఈవో శ్యామలరావు కూడా చెప్పారు. పాస్టర్ ప్రవీణ్ అంశంపై కొందరు కుట్రలు పన్ని ఆరోపణలు చేశారు. సీసీటీ-వీ ఫుటేజీలను బయటపెట్టేసరికి నోళ్లు మూసుకున్నారని అనిత అన్నారు.

# పార్టీ గీత దాటితే ఊరుకునేది లేదు

(మొదటి పేజి తరువాయి)

శంషాబాద్ నోవాటెల్ హోటల్‌లో జరిగిన కాంగ్రెస్ శాసనభాపక్ష సమావేశంలో సిఎం రేవంత్ మాట్లాడారు. తనకు మంత్రి పదవి రాకుండా జానా రెడ్డి అడ్డుకుంటున్నారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రచ్చ చేస్తే.. పదేళ్లు పార్టీని కాపాడుకున్న మమ్మల్ని కాదని.. వేరే పార్టీలు తిరిగొచ్చిన వారికి పదవులు ఇస్తారా అని ప్రేమ్‌సాగర్ రావు పరోక్షంగా ప్రభుత్వానికే వార్నింగ్ ఇచ్చారు. ఇలా ఒక్కొక్కరుగా కాంగ్రెస్ ఎమ్మెల్యే బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేస్తుండటంపై సీఎం రేవంత్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు హెచ్చరికలు చేశారు. మంత్రి పదవులను అధిష్ఠానం చూసుకుంటుందని తెలిపారు. పార్టీ గీత దాటితే ఊరుకునేది లేదని ఎమ్మెల్యేలను హెచ్చరించారు. పార్టీకి ఇబ్బంది కలిగిస్తే నేతలే ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ అని చెప్పారు. మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానందే తుది నిర్ణయమని స్పష్టం చేశారు. మంత్రివర్గ విస్తరణపై ఎవరేం మాట్లాడినా ఉపయోగం లేదని అన్నారు. మీరు మాట్లాడేదంతా రికార్డవుతుందని హెచ్చరించారు.అలాగే
కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎవరూ సోషల్‌మీడియా వాడటం లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వంపై నెగిటివ్ ప్రచారం చేస్తుంటే.. ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పలువురు ఎమ్మెల్యేలు హైదరాబాద్‌కే పరిమితమవుతున్నారని అన్నారు. వీకెండ్ రాజకీయాలు చేయొద్దని సూచించారు.

రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ శాసనసభా పక్షం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం.. పలువురు ఎమ్మెల్యేలను హెచ్చరించినట్లు తెలుస్తోంది. పార్టీకి ఇబ్బంది కలిగిస్తే నేతలే ఇబ్బందులు ఎదుర్కొంటారు. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ. మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానం నిర్ణయమే ఫైనల్. దీనిపై ఎవరేం మాట్లాడినా ఉపయోగం లేదని సీఎం తేల్చి చెప్పారు. మంత్రి పదవులపై ఒకరికి మించి మరొకరు లీకులు ఇస్తున్నారని అసహనం వ్యక్తం చేసిన సీఎం.. ఇష్టం వచ్చినట్లు- మాట్లాడితే మంత్రి పదవులు రావన్నారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు జాగ్రత్తగా పని చేసుకోవాలని సూచించారు. కాగా, మంత్రి వర్గ విస్తరణపై కొందరు ఆశావహులు బహిరంగంగానే తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. తనకు మంత్రి పదవి ఇవ్వకుంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఏకంగా హుకుం జారీ చేశారు. మరోవైపు.. మంత్రి పదవి విషయంలో మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఇలా మంత్రి వర్గ విస్తరణపై ఆశవహులు బహిరంగంగ మాట్లాతుండటంతోనే తాజాగా
జరిగిన సీఎల్పీ భేటీలో సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్ ఇచ్చినట్లు తెలిసింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ నేతలకు దిశా నిర్దేశర చేశారు. ఎమ్మెల్యేలు ప్రతి గ్రామంలో పర్యటించేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. రేపటి నుంచి జూన్ 2 వరకు ఎమ్మెల్యేలు గ్రామాల్లో పర్యటించాలి. నేను కూడా మే 1 నుంచి జూన్ 2 వరకు ప్రజలతో మమేకమవుతా. ప్రతిపక్షాల ప్రచారాన్ని నమ్మి.. బుల్డోజర్లు పంపిస్తున్నారని ప్రధాని మాట్లాడుతున్నారు. భాజపా, భారాస కలిసి ప్రజా ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నాయి. పార్టీ, ప్రభుత్వ ప్రతిష్ఠ పెరిగితేనే భవిష్యత్ ఉంటుంది. మళ్లీ గెలవాలంటే ఇప్పటి నుంచే ప్రజల్లోకి వెళ్లాలి. తెలంగాణ పథకాలతో ప్రధాని మోదీ ఉక్కిరిబిక్కిరవుతున్నారు. తెలంగాణ మోడల్‌పై దేశంలో చర్చ జరుగుతోంది. కాంగ్రెస్‌ను ఇబ్బంది పెట్టాలనే భాజపా, భారాస ఒక్కటయ్యాయి. సన్నబియ్యం మన పథకం.. మన పేటెంట్, మన బ్రాండ్. భాజపా పాలిత రాష్ట్రాల్లో సన్నబియ్యం ఎందుకు ఇవ్వట్లేదో చెప్పాలని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ సమావేశంలో మంత్రులు భట్టి విక్రమార్క,పొంగులేటి, శ్రీధర్ బాబు, పొన్నం, పిసిస చీఫ్ మహేశ్కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలను ఉల్లంఘించే మిల్లర్లను ఉపేక్షించం

(మొదటి పేజి తరువాయి)

వివిధ మార్కెట్‌యార్డులోని కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.ధాన్యపు రాశుల్ని పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఖరీఫ్‌లో కనీవిని రీతిలో దాదాపు 38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రూ. 8,300 కోట్లతో ఆరు లక్షల మంది రైతుల నుంచి కొనుగోలు చేయడం జరిగిందని.. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రణాళికాయుతంగా వ్యవహరించి ధాన్యం సేకరణ చేసినట్లు తెలిపారు. 24 గంటల్లోపే ధాన్యం సొమ్ము నేరుగా రైతుల ఖాతాల్లో జమయిందన్నారు. చిన్నచిన్న లోటుపాట్లు- ఉన్నా సరిదిద్దుకొని ముందడుగు వేయడం జరిగిందని, గౌరవ ముఖ్యమంత్రి కూడా ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. మార్చి 31న ఖరీఫ్ ధాన్యం కొనుగోలు పూర్తయిన వెంటనే రబీ సీజన్‌కు సంబంధించి మొట్టమొదట నెల్లూరు జిల్లాపై దృష్టిసారించినట్లు తెలిపారు. గత రెండేళ్ల కాలంలో ఆ జిల్లా నుంచి ఒక్క బస్తా కూడా కొనుగోలు చేయలేదన్నారు. అక్కడి రైతులు, స్థానిక ప్రజాప్రతినిధుల కోరిక మేరకు తొలిసారిగా 1,30,000 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయడం జరిగిందని.. ఖరీఫ్ నుంచి రబీకి వచ్చినందున ఇంకా కొనుగోళ్లు జరుగుతున్నాయని వివరించారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర మేరకు మిల్లర్లు ధాన్యం సేకరించడం లేదని, అదేవిధంగా తరుగు పేరిట అధిక కోతలు విధిస్తున్నట్లు కొందరు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, పరిస్థితిని స్వయంగా తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే మిల్లర్లపై చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామని, ఏ ప్రభుత్వం చేయని విధంగా కూటమి ప్రభుత్వం రైస్ మిల్లర్లకు అండగా నిలిచిందని, గత ప్రభుత్వం వదిలివెళ్లిన రూ. 400 కోట్ల బకాయిలను కూడా చెల్లించడం జరిగిందన్నారు. రైతులు ఇబ్బందిపడేలా మిల్లర్లు వ్యవహరించొద్దన్నారు. ఎన్‌టీ-ఆర్, కృష్ణా జిల్లాల్లో లక్ష మెట్రిక్ టన్నులు అయినా రెండులక్షల మెట్రిక్ టన్నులు అయినా సేకరిస్తామని, రైతులు ఆందోళనతో తక్కువ ధరకు అమ్ముకోవద్దని సూచించారు. ఆర్ఎస్‌కే ద్వారా తమ ధాన్యాన్ని మద్దతు ధరకే అమ్ముకోవచ్చని.. ట్రక్ షీట్ ఆధారంగా 24 గంటల్లోపే ధాన్యం సొమ్ము రైతుల ఖాతాల్లో పడుతుందని మంత్రివర్యులు భరోసా కల్పించారు.ఎన్‌టీఆర్ జిల్లాకు సంబంధించి బుడమేరు వరదల కారణంగా నష్టపోయిన రైతులకు సంబంధించి దాళ్వా పంట ఆలస్యమైనందున ఈ-పంటలో నమోదైన ఖరీఫ్‌ని రబీలోకి వచ్చేలా వెసులుబాటు కల్పించాలని శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ విజ్ఞప్తి చేశారని.. ఈ మేరకు వెంటనే అధికారులను అప్రమత్తం చేసి ఆ మేరకు వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు.

## ఈ యేడు విస్తారంగా వర్షాలు

(మొదటి పేజి తరువాయి)

నాలుగు నెలల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది.మొత్తం దీర్ఘకాల సగటు- వర్షాపాతం 105శాతంగా ఉంటుందని ఐఎండీ చీఫ్ మృత్యుంజయ్ మోహపాత్ర వెల్లడించారు. న్యూఢిల్లీలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. దేశంలో 1971-2020 మధ్యకాలంలో దీర్ఘకాల సగటు- 87 సెంటీమీటర్లు మాత్రమే ఉండాదని పేర్కొన్నారు. భారత ఉపఖండంలో సాధారణం కంటే తక్కువ వర్షాపాతంతో సంబంధం ఉన్న ఎల్ నినో పరిస్థితులు ఈ సారి అభివృద్ధి చెందే అవకాశం లేదన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. మహారాష్ట్ర, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, కర్నాటకలోనూ సాధారణం కంటే ఎక్కువగానే ఉంటాయని చెప్పింది. వాతావరణ శాఖ ఇచ్చిన అప్‌డేట్ దేశ రైతులకు ఎంతో ఉపశమనం కలిగించనున్నది.నైరుతి రుతుపవనాలు భారత దేశ వ్యవసాయరంగానికి ఎంతో కీలకమైనవి. వ్యవసాయం దేశ జనాభాలో దాదాపు 42.3 శాతం మందికి జీవనోపాధి అందిస్తున్నది. అదే సమయంలో దేశ ఆర్థిక వ్యవస్థకు 18.2శాతం దోహదపడుతున్నది. ఇటీ-వల కాలంలో వర్షం కురిసే రోజులు తగ్గుతుండగా.. స్వల్ప వ్యవధిలో భారీ వర్షాలు పెరుగుతోంది. దాంతో తరచూ కరువులు, వరదలు సంభవిస్తున్నాయని వాతావరణశాఖ శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. దేశంలోని కొన్ని ప్రాంతాలు ఇప్పటికే తీవ్రమైన వేడితో అల్లాడుతున్నాయి. ఏప్రిల్ నుంచి జూన్ వరకు గణనీయంగా ఎక్కువ సంఖ్యలో వేడిగాలులు వీచే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. వాతావరణ మార్పుల కారణంగా వైవిధ్యం మరింత పెరిగిందని పేర్కొంటు-న్నారు.

## భార్య అనుమతి లేకుండా దత్తత చెల్లదు...సుప్రీం కోర్ట్

**న్యూఢిల్లీ : ఏప్రిల్ 15 ఆంధ్ర ప్రగతి:**
భార్య అనుమతి లేకుండా తీసుకునే దత్తత చెల్లుబాటు కాదని సుప్రీం కోర్టు తీర్పు చెప్పింది.ఉత్తరప్రదేశ్లోని ఓ కేసుకు సంబంధించి అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీం కోర్టు సమర్థించింది. కుమార్తెలకు వారసత్వం దక్కకూడదన్న దురుద్దేశంతో చేసుకున్న దత్తత దస్తావేజుల్లో భార్య సంతకం కూడా తప్పనిసరిగా ఉండాలని కోర్ట్ సూచించింది

## సోనియా, రాహుల్ గాంధీపై ఈడీఛార్జిషీట్

(మొదటి పేజి తరువాయి)

ఆ పార్టీ ఓవర్సీస్ యూనిట్ చీఫ్ శామ్ పిట్రోడా పేర్లను పేర్కొంటూ ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో ఈడీ ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఏప్రిల్ 25వ తేదీన ప్రత్యేక కోర్టు ఈ కేసును విచారించనుంది. సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఈడీ ఛార్జిషీట్ దాఖలు చేయడం ఇదే మొదటిసారి.
హర్యానాలో జరిగిన రియల్ ఎస్టేట్ ఒప్పందంతో ముడిపడి ఉన్న మనీలాండరింగ్ ఆరోపణలపై రాబర్ట్ వాద్రాను ఈడీ ప్రశ్నించిన కొన్ని గంటల్లోనే ఈ పరిణామం చోటుచేసుకుంది.

## రాష్ట్ర స్వయంప్రతిపత్తిపై సూచనలకు కమిటీ

వివిధ అంశాలపై కేంద్ర ప్రభుత్వం, గవర్నర్‌తో విభేదాలు నెలకొన్న నేపథ్యంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర స్వయంప్రతిపత్తిపై సూచనలు చేసేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేశారు. స్వయంప్రతిపత్తి కోసం తీసుకోవాల్సిన చర్యలను ఆ కమిటీ సిఫార్సు చేయనుంది.పలు బిల్లుల ఆమోదంపై తమిళనాడు గవర్నర్, ప్రభుత్వానికి మధ్య విభేదాలు ఉన్నాయి. గవర్నర్ ఆమోదం లేకుండానే 10 చట్టాలను ప్రభుత్వం నోటిఫై చేసింది. ఈ బిల్లులపై సుప్రీంకోర్టులో సైతం స్టాలిన్ ప్రభుత్వానికి ఊరట లభించింది.పెండింగులో పెట్టిన 10 బిల్లులు గవర్నర్ ఆమోదం పొందినట్టే భావించాలని భారత అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. దీంతో వాటికి చట్టబద్ధమైన హోదా కల్పిస్తూ ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వం స్వయంప్రతిపత్తిపై సూచనల కమిటీని ఏర్పాటు చేయడం గమనార్హం.

## మద్యం కుంభకోణం ఆరోపణల కేసులో
# విజయసాయిరెడ్డికి సిట్ నోటీసులు

(మొదటి పేజి తరువాయి)

కార్యాలయాల్లో సోమవారం సోదాలు చేసింది. హైదరాబాద్‌లోని మూడు ప్రాంతాల్లో 50 మంది సిట్ అధికారులు ఇందులో పాల్గొన్నారు. ఈ కేసులో కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డికి మూడుసార్లు అధికారులు నోటీసులు ఇచ్చినప్పటికీ ఆయన విచారణకు హాజరు కాలేదు.
ఆయనను విచారిస్తే ఈ స్కామ్‌కు సంబంధించి కీలక విషయాలు బయటకు వచ్చే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే ఈరోజు విజయసాయిరెడ్డికి సిట్ నోటీసులు జారీ చేసింది.

# ఎపిలో ప్రత్యేక ఉపాధ్యాయపోస్టుల భర్తీ

## 2,260 ప్రత్యేక టీచర్ పోస్టులకు ఉత్తర్వులు

అమరావతి, **ఏప్రిల్ 15 ఆంధ్ర ప్రగతి:**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక విద్యా ఉపాధ్యాయుల నియామకానికి సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో 2,260 ప్రత్యేక విద్యా ఉపాధ్యాయుల పోస్టులను సృష్టిస్తూ, ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయం, ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి దోహదపడనుంది. ఈ ఉత్తర్వుల ప్రకారం, 1136 ఎస్జీటీ- (స్పెషల్ గ్రేడ్ టీ-చర్) పోస్టులు ప్రాథమిక స్థాయిలో భర్తీ చేస్తారు. అలాగే, 1124 మంది స్కూల్ అసిస్టెంట్ల పోస్టులను సెకండరీ స్థాయిలో నియమించేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రత్యేక ఉపాధ్యాయులు ఆటిజం, మానసిక వైకల్యం వంటి ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులకు విద్యను బోధించడానికి ప్రత్యేకంగా శిక్షణ ఇస్తారు. డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ- ద్వారా ప్రత్యేక విద్యా ఉపాధ్యాయుల నియామకానికి సంబంధించిన నోటిఫికేషన్ త్వరలోనే విడుదల చేయబడనుంది. ఈ పక్రియ ద్వారా, విద్యార్థుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని, అర్హత కలిగిన అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఈ నియామక పక్రియలో అభ్యర్థుల విద్యా అర్హతలు, అనుభవం, ప్రత్యేక అవసరాలపై అవగాహన వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు. ప్రత్యేక విద్యా ఉపాధ్యాయుల నియామకం, ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థుల విద్యా అభివృద్ధికి ఎంతో కీలకం. ఈ ఉపాధ్యాయులు, విద్యార్థుల వ్యక్తిగత అవసరాలను అర్థం చేసుకుని, వారికి అనుకూలమైన పాఠ్యక్రమాలను రూపొందిస్తారు. వారు విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించడంలో, వారి నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో, సమాజంలో సమానంగా ఉండేందుకు గల అవసరమైన నైపుణ్యాలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థుల విద్యా హక్కులను పునరుద్ధరించడానికి తీసుకున్న ఒక ముఖ్యమైన నిర్ణయంగా చెప్పవచ్చు. విద్యా రంగంలో సమానత్వాన్ని ప్రోత్సహించడం, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడం ప్రభుత్వ లక్ష్యం. ఈ ప్రత్యేక ఉపాధ్యాయుల నియామకం ద్వారా, ప్రభుత్వం విద్యా వ్యవస్థలో సమగ్రతను పెంచాలని ఆశిస్తోంది. ప్రత్యేక విద్యా ఉపాధ్యాయుల నియామకం, రాష్ట్రంలో విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి దోహదపడనుంది. ఈ నిర్ణయం, ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులకు మరింత సౌలభ్యంగా ఉంటు-ంది. ఈ నిర్ణయం ద్వారా సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలను అందించడంలో ప్రభుత్వం కృషి చేస్తోంది.

## ప్రభుత్వ కాలేజీల్లో మార్కులు రావనే
# అపోహను చెరిపేశారు

(మొదటి పేజి తరువాయి)

ఉండవల్లిలోని తన నివాసంలో 'షైనింగ్ స్టార్స్-2025' పేరిట ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో 52 మంది ప్రతిభావంతులైన విద్యార్థులను మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా వారికి బంగారు పతకాలు (గోల్డ్ మెడల్స్) అందించి, ల్యాప్‌టాప్‌లను బహూకరించారు.ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, విద్యార్థుల విజయానందాన్ని పంచుకునేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. "మీరంతా విజేతలు, మీకు నా హ్యాట్సాఫ్. ప్రభుత్వ కాలేజీల్లో చదివిన వారికి మంచి మార్కులు రావనే ముద్రను చెరిపేశారు. మీ అందరితో ఇలా కూర్చోవడం నా అదృష్టం. మిమ్మల్ని చూసి చాలా గర్వపడుతున్నా" అంటూ ఆయన తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. పేదరికం కారణంగా ఏ విద్యార్థి చదువుకు దూరం కాకూడదనేదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ విద్యాసంస్థలను తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని రద్దు చేశారని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని' పునరుద్ధరించడం వల్ల ఎంతో మంది పేద విద్యార్థులకు భారం తగ్గిందని మంత్రి గుర్తుచేశారు. తాను పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో కష్టపడి చదివానని, స్టాన్‌ఫోర్డ్‌లో ఎంబీఏ చేసి, ప్రపంచ బ్యాంకులో పనిచేశానని తన అనుభవాలను పంచుకున్నారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఇంటర్ విద్యలో పాఠ్య, నోటు పుస్తకాల పంపిణీ, మధ్యాహ్న భోజనం పునరుద్ధరణ, ప్రిన్సిపాల్స్‌కు పదోన్నతులు వంటి అనేక సంస్కరణలు చేపట్టామని, చేయాల్సింది ఇంకా ఉందని తెలిపారు. జూన్ నాటికి విద్యాశాఖలో సంస్కరణలు పూర్తి చేసి, అభ్యాసన ఫలితాలపై (లెర్నింగ్ అవుట్‌కమ్స్) దృష్టి సారిస్తామని చెప్పారు.విద్యార్థులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ, వారిని చూసి అనేకమంది స్ఫూర్తి పొందాలని ఆకాంక్షించారు. "మీరంతా ఇప్పుడు ప్రభుత్వ విద్యకు బ్రాండ్ అంబాసిడర్లు. కష్టపడితే ఏదైనా సాధించవచ్చు. 40 ఏళ్లలో ఎవరూ గెలవని మంగళగిరిలో నేను అనేక సవాళ్లను ఎదుర్కొని గెలిచాను. కష్టమైనా విద్యాశాఖను ఏరికోరి తీసుకున్నాను" అని అన్నారు. ఇంటర్ తర్వాత ఆసక్తి ఉన్న రంగాలను ఎంచుకోవాలని, కేవలం ఐటీ మాత్రమే కాకుండా సోలార్ ఎనర్జీ, బయో గ్యాస్ వంటి కొత్త రంగాల్లో అవకాశాలు అందిపుచ్చుకోవాలని సూచించారు. చిన్న చిన్న అపజయాలకు కుంగిపోకుండా లక్ష్య సాధనకు కృషి చేయాలని, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. తల్లిదండ్రులు, గురువులను గౌరవించాలని, విలువలను ఎన్నడూ మర్చిపోవద్దని హితవు పలికారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
బుధవారం 16 ఏప్రిల్ 2025

# గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించండి

## -త్రాగు నీరు, రహదారి సౌకర్యాలను ఏర్పాటు చేయండి. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఏప్రిల్ 15:**
ప్రధానమంత్రి జన్మన్ క్రింద గిరిజన నివాసిత ప్రాంతాల్లో గుర్తించిన మౌలిక సదుపాయాలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ప్రధానమంత్రి జన్మన్ (ప్రధానమంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్), డా జుగా (ధర్తీ ఆబ జంజాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్) పథకాల గుర్తించిన 11 అంశాలలో పురోగతిపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పిఓ ఐటిడిఎ వెంకట శివ ప్రసాద్, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలోని 14 మండలాల్లో 48 గిరిజన నివాసీత ప్రాంతాల్లో పీఎం జన్మన్ కింద గుర్తించిన 11 అంశాలలో చేపట్టిన పనులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గూడెంలలో గృహ నిర్మాణాలకు సంబంధించి 527 ఇళ్లు మంజూరు కాగా వాటిలో కేవలం 92 మాత్రమే పూర్తి అయ్యాయని మిగిలిన గృహాలను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ హౌసింగ్ పిడిని ఆదేశించారు. ఇంటి స్థలాలు కేటాయించిన వారికి తప్పనిసరిగా పొసెషన్ సర్టిఫికేట్ మంజూరు చేయాలని, సదరు సర్టిఫికేట్ ఉంటేనే రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న అదనపు ఆర్థిక సహాయం వచ్చే అవకాశం ఉంటుందని సదరు విషయాన్ని లబ్ధిదారులకు తెలియజేసి ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేలా చూడాలన్నారు. ప్రతి






ఇంట్లో మరుగుదొడ్లు తప్పనిసరిగా ఉండేలా చూడాలన్నారు. కొత్తపల్లిలో 38, పాములపాడులో 25, తదితర చెంచుగూడెంలలో 45 ఇళ్లు నూతంగా మంజూరు అయ్యాయని వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కపిలేశ్వరం నుండి జానాలలగూడెం వరకు వేస్తున్న 7.11 కి.మీ బిటి రోడ్డును వెంటనే పూర్తి చేయాలని, అదే విధంగా రోడ్లు లేని గ్రామాలు ఏవీ ఉండకుండా ఉపాధి హామీ ద్వారా అనుమతులు తీసుకోవాలని కలెక్టర్ డ్వామా అధికారులను ఆదేశించారు. ఆర్వబ్ల్యూఎస్ కు సంబంధించి జల్ జీవన్ మిషన్ క్రింద పివిటిజిలకు త్రాగు నీరు ఇబ్బంది లేకుండా 53 పనులు మంజూరు చేయడం జరిగిందని అందులో 11 మాత్రమే పూర్తి అయ్యాయని మిగిలిన వాటిని కూడా వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆర్వబ్ల్యూఎస్ ఎస్ఈని ఆదేశించారు. అదే విధంగా సున్నిపెంట గ్రామంలో త్రాగునీటి అవసరాల కోసం ప్రభుత్వానికి రూ.2,813 కోట్లతో డిపిఆర్ పంపడం జరిగిందన్నారు. ప్రస్తుత వేసవి తీవ్రత దృష్ట్యా తక్షణ చర్య నిమిత్తం డిఎంఎఫ్ క్రింద 40 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. గిరిజన గూడెంలలోని గిరిజనులకు ఎప్పటికపుడు వైద్య సదుపాయాలు అందజేసేలా చూడాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పిఎంజెఎవై కార్డుల ద్వారా 5 లక్షల వరకు దేశంలో ఎక్కడైనా వైద్య సదుపాయం పొందే అవకాశం ఉంటుందని, అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా 25 లక్షల వరకు రాష్ట్రంలో ఉచితంగా వైద్య చికిత్సలు పొందే అవకాశం ఉన్నందున చెంచుగూడెంలోకి ప్రజలు అందరికీ సదరు కార్డులు అందజేయాలని కలెక్టర్ జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. సమగ్రశిక్ష ద్వారా వెలుగోడులో వంద పడకలు, కొట్టాలచెరువులో 50 పడకల కస్తూరిబా పాఠశాలల వసతి గృహాలకు భూమి పూజ చేశామని సదరు వసతి గృహాలను రానున్న విద్యా సంవత్సరం నాటికి పూర్తి చేయాలని సమగ్రశిక్ష అధికారిని, పిఓ ఐటిడిఎను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా వసతి గృహం నుండి పాఠశాల ఎక్కువ దూరంలో ఉంటే రవాణా సదుపాయం ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖకు సంబంధించి అవసరం ఉన్న చోట అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని అందుకు 3 నుండి 5 సెంట్లు స్థలాన్ని గుర్తించాలని, స్థల సేకరణ సంబంధించి ఎటువంటి సమస్యలు ఉంటే తహశీల్దార్లను తెలియజేయాలన్నారు. మార్కెటింగ్ కు సంబంధించి శ్రీశైలం ట్రైబల్ మ్యూజియం సమీపంలో మల్టీపర్పస్ మార్కెటింగ్ సెంటర్ ఏర్పాటు కోసం కోటి రూపాయలు మంజూరు కావడం జరిగిందని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారిని కలెక్టర్ ఆదేశించారు. జనాలగూడెంలో విద్యుత్ లేకపోవడం వల్ల సుమారు 7 కిలోమీటర్ల మేర విద్యుత్ లైన్లు వేసి గ్రామానికి విద్యుత్ సరఫరా చేసినందుకు కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారిని అభినందించారు. మొబైల్ టవర్ల ఏర్పాటు కోసం కొత్తపల్లి మండలం, ఎర్రమట్టంలో స్థలం గుర్తించి బిఎస్ఎన్ఎల్ వారికి అందజేశారని, నాగలూటి, పెచ్చరువు ప్రాంతాల్లో ఎయిర్టెల్ వారు ఏర్పాటు చేసేందుకు అంగీకరించారని తగు చర్యలు తీసుకోవాలని ఐటిడిఎ పిఓను కలెక్టర్ ఆదేశించారు. డా జుగా (ధర్తీ ఆబ జంజాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్) పథకం క్రింద ఆత్మకూరు మండలంలోని బైర్లూటిగూడెం, రాళ్ల కొత్తూరు గ్రామాలు, బనగానపల్లె మండలం గులమాలియాబాద్ తాండాలలలో గుర్తించిన 18 మౌలిక సదుపాయాలను త్వరితగతిన పూర్తి చేసి గ్రామాలను అభివృద్ధి చేయాలన్నారు.సివిల్ సప్లైస్ కు సంబంధించి ఇంకా 166 గ్యాస్ కనెక్షన్లు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని దీపం పథకం క్రింద అందజేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఎస్ఓను ఆదేశించారు. వ్యవసాయానికి సంబంధించి ప్రకృతి వ్యవసాయంపై పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని తద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. పశు సంవర్ధక శాఖ ద్వారా లబ్ధిదారుల అర్హత మేరకు పశుసంపదను మంజూరు చేయడంతో పాటు పశుగ్రాసాన్ని సాగు చేసేందుకు చర్యలు తీసుకోవాలని పశు సంవర్ధక, డ్వామా పిడిని కలెక్టర్ ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పోషన్ వాటికలు ఏర్పాటు చేసి వాటిలో మెడిసినల్ ప్లాంట్స్ ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా చెంచుల్లో నైపుణ్యాన్ని అభివృద్ధి చేయడానికి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేయాలని నైపుణ్య అభివృద్ధి అధికారిని కలెక్టర్ ఆదేశించారు.

# వయోజన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దండి

### జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్

**నంద్యాల ప్రతినిధి, ఏప్రిల్ 15,ఆంధ్ర ప్రగతి-**
జిల్లాలో వయోజన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రవేశపెట్టిన ఉల్లాస పథకాన్ని క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని డిఆర్ఓ ఛాంబర్ లో ఉల్లాస్ కార్యక్రమంపై జిల్లా స్థాయి కమిటీ కన్వర్జెన్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్ మాట్లాడుతూ మొదటి విడతలో 26,785 మంది వయోజన నిరక్షరాస్యులలో 23,861 మంది అక్షరాసులుగా తీర్చిదిద్ది.. పరీక్షలు నిర్వహించగా 23,224 మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. రెండవ విడతలో 30,443 వయోజన నిరక్షరాస్యులను అక్షరాలను అక్షరాసులుగా తీర్చిదిద్దేందుకు లక్ష్యాన్ని నిర్దేశించారన్నారు. ఇందుకు సంబంధించి క్షేత్రస్థాయిలో స్వయం స్వయం సహాయక సంఘాల పరిధిలోని వయోజనులను




అక్షరాసులుగా చేసేందుకు విద్యనభ్యసించిన గ్రూప్ లీడర్లను గుర్తించి నియమించాలని డిఆర్డిఏ పిడిని సూచించారు. వయోజన విద్య ఉపసంచాలకులు చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమం కింద స్వయం సహాయక బృందం (ఎస్.హెచ్.జి) సభ్యులు, వంట సహాయకులు, వాచ్మెన్, ప్రభుత్వ సహాయక పాఠశాలలు, అంగన్వాడీ సహాయకులు/ ఆయాలు మరియు ఎన్ఆర్ఈజిఎస్ కార్మికులలో క్రియాత్మక అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత సాధించడంపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. కొన్నిచోట్ల మహిళలు సంతకం పెట్టలేని పరిస్థితి ఆయా సంఘాల్లో ఉందని ... సంబంధిత వ్యక్తులు సంతకం పెట్టేలా, చదవగలిగేలా విద్యను బోధించాలని తెలిపారు. రెండవ విడత ఉల్లాస్ కార్యక్రమం కింద ఈనెల 16వ తేదీ నుంచి ఆరు రోజులపాటు సర్వే మొదలు పెట్టి నిరక్షరాస్యులను గుర్తించాల్సి ఉందని, సర్వే చేపట్టడంపై దృష్టి పెట్టాలన్నారు. మే 5వ తేదీ నుంచి సెప్టెంబర్ వరకు అక్షరాస్యత నేర్పించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమం ఐదు నెలల పాటు 200 గంటల వ్యవధిలో రోజుకు 2 గంటల పాటు అమలు అయ్యేలా రూపొందించబడిందన్నారు. అంగన్ వాడి కేంద్రాలు, కమ్యూనిటీ సెంటర్లను సాయంత్రం రెండు గంటల పాటు అక్షరాస్యత కేంద్రాల కోసం వినియోగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఉల్లాస్ కార్యక్రమాన్ని సజావుగా, విజయవంతంగా అమలు చేయాలని ఆయా శాఖల అధికారులను డిఆర్ఓ ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్డీఏ పిడి శ్రీధర్ రెడ్డి, డిపిఓ జమిఉల్లా, డిఎల్డిఓ శివారెడ్డి, మెప్మా మేనేజర్ రాములు, డీఈఓ జనార్దన్ రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకుపెండింగ్ వేతనాలు ఇవ్వాలి.

## -ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 15:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు 12 వారాలుగా పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే మంజూరు చేయాలని జిల్లాలో ఉపాధి కూలీలందరికీ పనులు కల్పించాలని పని ప్రదేశాలలో నీడ మెడికల్ కిట్లు సౌకర్యాలు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఉపాధి కూలీలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వి శివ నాగరాణి జిల్లా అధ్యక్షుడు ఎం నాగేశ్వరరావు జిల్లా సహాయ కార్యదర్శి ఎం నరసింహ నాయక్ మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తూ బడ్జెట్లో నిధులు తగ్గించారని ఉపాధి కూలీలకు జిల్లా వ్యాప్తంగా 12 వారాలు వేతనాలు చెల్లించలేదని ఆరోపించారు ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు వారం వారం క్రమం తప్పకుండా బిల్లులు చెల్లించాలని పని ప్రదేశాలలో మెడికల్ చెట్లు నీడ వసతి మంచినీళ్లు ఏర్పాటు చేయాలని చట్టం చెబుతున్న అధికారులు మాత్రం అమలు చేయడం లేదని ఆరోపించారు. ఉపాధి హామీ పథకంలో అధికార పార్టీ నాయకుల పెత్తనం పెరిగిందని ఉపాధి కూలీలు ఏకగ్రీవంగా నిర్ణయించుకున్న మేట్లను తొలగించి అధికార పార్టీ నాయకులు చెప్పిన వారినే ఏపీవోలు మెట్లుగా ఎంపిక చేస్తున్నారని ఆరోపించారు కొన్ని గ్రామాలలో ఉపాధి కూలీలు పనులు అడుగుతున్న అధికారులు పనులు కల్పించడం లేదని ఆరోపించారు ప్రమాదాలకు గురైనటువంటి ఉపాధి కూలీలకు ఎలాంటి మెడికల్ ఖర్చులు చెల్లించడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా వెడ్డింగ్ లో ఉన్న ఉపాధి వేతనాలను వెంటనే చెల్లించాలని పని ప్రదేశాలలో నీడ మెడికల్ కిట్లు కనీస సౌకర్యాలు కల్పించాలని ఉపాధి కూలీలకు వారం వారం బిల్లులు సక్రమంగా చెల్లించాలని రోజు వేతనం 600 రూపాయలకు పెంచి 200 రోజులు పని కల్పించాలని ఉపాధి హామీ పథకంలో రాజకీయ జోక్యాన్ని నివారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ నాగరాజు సంఘీభావం తెలిపారు కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ స్వాములు ఎస్ బాలయ్య ఈశ్వరమ్మ ఫకీర్ సాహెబ్ రాములమ్మ కృష్ణ వెంకటేశ్వర్లు కోటకొండ భాష మద్దిలేటి కరీం వీరభద్రుడు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ గుర్రాల రవి కృష్ణకు ప్రభుత్వ రాష్ట్రస్థాయి కందుకూరి ప్రతిష్టాత్మక రంగస్థల పురస్కారం

**. రాష్ట్రస్థాయి పురస్కారానికి ఎంపికైన ముగ్గురిలో డాక్టర్ రవి కృష్ణ ఒకరు**
**. ప్రశంసా పత్రం, లక్ష నగదు బహుమతి**
**. బుధవారం సాయంత్రం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో పురస్కార ప్రదానం.**

**నంద్యాల ఏప్రిల్ 15 ఆంధ్ర ప్రగతి:**
కందుకూరి వీరేశలింగం 177వ జయంతి, ఏప్రిల్ 16 వ తేదీన తెలుగు నాటక రంగ దినోత్సవం పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కందుకూరి రాష్ట్రస్థాయి ప్రతిష్టాత్మక రంగస్థల పురస్కారాలను మంగళవారం విజయవాడలో ప్రకటించింది. రాష్ట్రస్థాయి పురస్కారానికి ముగ్గురిని ఎంపిక చేయగా అందులో నంద్యాలకు చెందిన డాక్టర్ గుర్రాల రవికృష్ణ ఒకరు. ప్రశంసా పత్రం, లక్ష రూపాయల నగదు బహుమతితో రాష్ట్ర ప్రభుత్వం సత్కరిస్తుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర, టీవీ ,నాటక రంగ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం విజయవాడ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో రాష్ట్రస్థాయి పురస్కారాలతో పాటు, 107 మందికి పదివేల రూపాయల జిల్లా స్థాయి కందుకూరి విశిష్ట పురస్కారాలను కూడా అందజేయనున్నారు.

డాక్టర్ గుర్రాల రవికృష్ణ 2000 సంవత్సరంలో నంద్యాలలో కళారాధన సాంస్కృతిక సంస్థ స్థాపించి గత 25 సంవత్సరాలుగా కళా, నాటక రంగాలకు చేసిన విశిష్ట సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అవార్డు కమిటీ ఎంపిక చేసింది. డాక్టర్ రవి కృష్ణ గతంలో 2017లో ఉగాది తెలుగు తల్లి పురస్కారం, 2018లో కళా రత్న హంస పురస్కారం అందుకోవడం జరిగింది. కథ, నాటక రచయితగా శకలాలు కథా సంపుటి, రాయలసీమ ఫ్యాక్షనిజం నిజస్వరూపం బహిర్గతం చేసిన


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిష్టాత్మక కందుకూరి రాష్ట్రస్థాయి పురస్కారానికి ఎంపికైన డాక్టర్ గుర్రాల రవికృష్ణ.

కబంధహస్తాలు,యువత సామాజిక బాధ్యతను గుర్తు చేసే అంకురం సాంఘిక నాటకాలు డాక్టర్ రవి కృష్ణ రచించడమే కాకుండా,దర్శకుడిగా, ప్రయోక్తగా, రూపకర్తగా వాసవి కన్యకా పరమేశ్వరి చరిత్ర, సుమంగళి భవ రావణ ధాన్యమాలి, మృత సంజీవని వంటి పద్య పౌరాణిక నాటకాలు, వామనవృక్షం,ఇక్కడ కాసేపు ఆగుదాం, పత్ర హరితం, ఒంటి స్తంభం మేడ, దోసిట్లో సముద్రం, నాలుగు వేళ్ళు నా వైపే,బానిస మొదలైన సాంఘిక నాటకాలు, రాష్ట్ర ప్రభుత్వ నంది నాటక పోటీలలో బాలల నాటక విభాగంలో వరుసగా ఏడు సంవత్సరాలు మనకెందుకులే, జయ జయ జయహే, నిమజ్జనం, ఆకలి, అపురూపం, సీతాకోకచిలుక, భళా డింగరి నాటికలను ప్రదర్శించారు. వరుసగా ఏడు సంవత్సరాలు నంది నాటక పోటీల్లో బాలల విభాగంలో నాటికలు ప్రదర్శించి నంది పురస్కారాలను అందుకున్న ఏకైక సంస్థ నంద్యాల కళారాధన.రెండు బంగారు నందులు నాలుగు వెండి నందులు, ఒక కాంస్య నంది డాక్టర్ రవి కృష్ణ రూపొందించిన నాటకాలకు ఉత్తమ ప్రదర్శన బహుమతులుగా అందుకోవడమే కాకుండా, ఉత్తమ దర్శకుడిగా కాంస్య నంది అవార్డు అందుకున్నారు. డాక్టర్ రవికిష్ణ ఆధ్వర్యంలో కళారాధన పద్య పౌరాణిక నాటకాలు, సాంఘిక నాటకాలు, బాలల నాటికలు రాష్ట్ర, దేశంలోని వివిధ ప్రాంతాలలో, కువైట్ లో దాదాపు 500 ప్రదర్శనలు ఇచ్చి 100 కు పైగా బహుమతులను వివిధ పరిషత్తు నాటక పోటీలలో అందుకోవడం జరిగింది. డాక్టర్ రవి కృష్ణ నటుడిగా వామనవృక్షం, కబంధహస్తాలు, అంకురం నాటకాలలో ప్రధాన పాత్రల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో ప్రదర్శనలు ఇచ్చారు. నంద్యాలలో నంది నాటక ఉత్సవాలను రెండుసార్లు ఘనంగా నిర్వహించడంలో కీలకపాత్ర వహించడమే కాకుండా, కళావైభవం, నంద్యాల ఉత్సవాల పేరిట రాష్ట్ర స్థాయి నాటకోత్సవలను అనేకసార్లు నంద్యాలలో నిర్వహించారు. నంద్యాల కళా రంగ వైభవాన్ని రాష్ట్రంలో దేశంలోని వివిధ ప్రాంతాలకు తీసుకువెళ్లడంలో విశేష కృషి చేసిన డాక్టర్ రవి కృష్ణకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ కందుకూరి ప్రతిష్టాత్మక రాష్ట్రస్థాయి పురస్కారం రావడం పట్ల ప్రముఖ న్యాయవాది వెదుర్ల రామచంద్రరావు, కళారాధన అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు ,నాటక విభాగ కార్యదర్శి, కళా రత్న పురస్కార గ్రహీత ఎస్ అర్ ఎస్ ప్రసాద్, రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ దస్తగిరి రెడ్డి, లయన్స్ క్లబ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ కౌన్సిల్ చైర్మన్ ఏవిఆర్ ప్రసాద్, లయన్స్ క్లబ్, కళారాధన సభ్యులు, ఐఎంఏ వైద్యులు హర్షం ప్రకటించి డాక్టర్ రవి కృష్ణకు అభినందనలు తెలిపారు.

# పట్టణాలలో పెంచిన ఆస్తి (ఇంటి) పన్ను తగ్గించాలి.

## -ఆస్తి విలువ ఆధారిత ఇంటి పన్ను విధానం రద్దు చేయాలి.

**ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు ఏప్రిల్ 15:**
పట్టణాలలో పెంచిన ఆస్తి (ఇంటి) పన్ను తగ్గించాలి. ఆస్తి విలువ ఆధారిత ఇంటి పన్ను విధానం రద్దు చేయాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్ డిమాండ్ చేశారు. మంగళ వారం పట్టణంలోని డాక్టర్ ఏ. ధనుంజయ మీటింగ్ హాల్ నందు సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సమావేశం పట్టణ నాయకులు డి. రామ్ నాయక్ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా ఏ.రణధీర్ మాట్లాడుతూ 2025%-%26 సంవత్సరాలకు సంబంధించి పట్టణాలలో ఆస్తి పన్ను గత సంవత్సరంతో పోలిస్తే 15%, 2020-21 సంవత్సరాలతో పోల్చితే 30% పన్ను పెంచుతూ, గుట్టుచప్పుడు కాకుండా ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. దీనివలన 320 కోట్ల రూపాయల భారం పట్టణ ప్రజలపై పడుతుంది. ఎన్నికలలో కూటమి పార్టీలు ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానాన్ని సమీక్షిస్తామని, పన్నులు పెంచబోమని హామీ ఇచ్చారు. మేనిఫెస్టోలో పెట్టారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం మాట తప్పింది. గత వైసిపి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు లొంగి ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానాన్ని ప్రవేశపెట్టి చట్ట సవరణ చేసింది. జీవో 198 విడుదల చేసింది. గత వైసిపి ప్రభుత్వ బాటలోనే కూటమి ప్రభుత్వం నడుస్తూ ఇంటి పన్నులు పెంచింది. గత ఐదు సంవత్సరాల్లో సుమారు 100% పన్ను పెరిగింది. ఇది ఇంటి యజమానుల మీదే కాకుండా అద్దెదారులపైన పరోక్ష ప్రభావం పడుతుంది. పట్టణాలలో పౌర సౌకర్యాల కల్పనపై దృష్టి పెట్టకుండా ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు పన్నుల పెంపుపై దృష్టి పెట్టడం తగదు. హామీ ఇచ్చిన విధంగా ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానాన్ని రద్దు చేయాలి. పెంచిన ఇంటి పన్నును ఉపసంహరించాలి. పెంచిన పన్నుకు వ్యతిరేకంగా పట్టణ ప్రజలు సంఘటితంగా ప్రతిఘటించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు ఏ.సురేంద్ర,జి నాగేశ్వరరావు, షేక్ ఇస్మాయిల్, వీరన్న, పి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.







# పాణ్యం లో ఓబులమ్మ చెరువు ఎక్కడ ..?

**-పాణ్యం మండల కేంద్రంలో ఓబులమ్మ చెరువు అన్యాక్రాంతం.**

**-పాణ్యం మండల కేంద్రంలో చెరువులు, వాగులు కబ్జాలకు గురవుతున్నాయి.**

**-పాణ్యం మండల కేంద్రంలో ప్రతి ఒక్క చెరువుకు ప్రభుత్వ ప్రణాళిక రికార్డుల ఆధారంగా బౌండరిలు ఏర్పాటు చేయాలని డిమాండ్.**

**-అల్ ఇండియా యూత్ లీగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయలసీమ రవీంద్రనాథ్.**



ఆంధ్ర ప్రగతి పాణ్యం ఏప్రిల్ 15:
పాణ్యం నియోజవర్గం లోని పాణ్యం మండల కేంద్ర పంచాయతీలో ఉన్న ఓబులమ్మ చెరువును కబ్జా చేయడం జరిగింది అని ఆల్ ఇండియా యూత్ రాష్ట్ర కార్యదర్శి రవీంద్రనాథ్ అన్నారు. అనంతరం ఆల్ ఇండియా యూత్ లీడర్ రాష్ట్ర కార్యదర్శి రవీంద్రనాథ్ మాట్లాడుతూ.. పాణ్యం మండలంలో సుగాలిమెట్ట వద్ద నుండి పిన్నాపురం గ్రామానికి వెళ్లే దారి పక్కనే ఉన్న సర్వే నెంబర్ 1638లో 8ఎకరాల 9 సెంట్ల ప్రభుత్వ భూమి ఓబులమ్మ(చెరువు)ను కబ్జా చేయడం జరిగిందని అన్నారు. అలాగే కబ్జా చేసిన ఓబులమ్మ చెరువులో మట్టిని పూర్చి అలాగే చెరువును చదును చేసి ఆ చేరువు పొలంలో బోరు వేయించుకుని 5 సంవత్సరాల నుండి దర్జాగా వరి పంటను పండించుకుంటున్నారని అన్నారు.అదేవిధంగా అవినీతిపరుల స్వార్థానికి పాణ్యం మండల కేంద్రంలో 90% చెరువులు రికార్డులో ఉన్న విధంగా లేకుండా కబ్జాలకు గురవుతున్నాయని అంతేకాకుండా పోలం పక్కన ఉన్న వగులను, చెరువులను కబ్జా చేస్తున్నారు. ఇలా వాగులు, వంకలు, చెరువులు, కబ్జా చేసుకుంటూ పోతే ప్రకృతి వినాశనం తప్పదు అని అన్నారు, అడవిలో బ్రతికే మూగ జీవాలకు త్రాగునీరు లేకుండా పోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే గతంలో ఈ ఓబులమ్మ చెరువు గురించి రెవెన్యూ అధికారులకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులకు తెలియజేశారు కానీ రెవిన్యూ అధికారులు ఎలాంటి పర్యవేక్షణ చేయలేదు. కానీ ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు, అలాగే ఫారెస్ట్ అధికారులు, భూగర్భ జలవనరుల శాఖ అధికారులు స్పందించి ఓబులమ్మ చెరువును కబ్జా కోరుల నుండి కాపాడి ప్రభుత్వ నిబంధన ప్రణాళిక రికార్డుల ప్రకారం ఓబులమ్మ చెరువు కు బౌండరీ ఏర్పాటు చేయాలని వారు కోరారు. అనంతరం పాణ్యం మండల తహశీల్దార్ నరేంద్ర నాథ్ రెడ్డి కు వినతి పత్రం సమర్పించారు స్పందించిన తహశీల్దార్ నరేంద్ర నాథ్ రెడ్డి ఈనెల 8వ తారీఖున రెవిన్యూ అధికారులు సర్వే చేసి చెరువు హద్దులు ఏర్పాటు చేసి మైనర్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కి అప్ప చెప్పడం జరిగిందని అన్నారు. గత నాలుగు సంవత్సరాల నుంచి మైనర్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరమని తక్షణమే డిపార్ట్మెంట్ మైనర్ ఇరిగేషన్ వారు ఈ చెరువును కబ్జా చేసిన రైతు పై చర్యలు తీసుకొని ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టినందు వల్ల మైనర్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కి నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.రైతుపై చర్యలు తీసుకొని ఎండల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు.కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, శేఖర్ .కుమార్ ,రామ్ ,శివ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ప్రతిభ అకార్డు గ్రహీత రవీంద్రనాథ్ కు పాఠశాల ఉపాధ్యాయుల సన్మానం.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 15:**
నంద్యాల పట్టణంలోని పార్కు రోడ్డు సమీపంలో గల బాల అకాడమి పాఠశాలలో 15 వ తేదిన అనగా మంగళవారము డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతిభ అవార్డు గ్రహీత ప్రజాశ్రేయస్సుకై కృషి చేసిన సామాజిక వేత్త మరియు రవీంద్ర హై స్కూలు కరస్పాండెంట్ అయిన ఎం జె ఎఫ్. లయన్ ఎం.జి.వి రవీంద్రనాథ్ మరియు ప్రిన్సిపల్ శ్రీమతి మాధవీలత కు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతిభ అవార్డు ప్రైవేట్ లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్( ఎస్ పి ఎల్ టి ఓ) వారి ఆధ్వర్యంలో అసెంబ్లీ హాల్, ఆంధ్ర క్రైస్తవ కళాశాల, గుంటూరు లో 13/4/25 తేదీన అవార్డుల ప్రధానోత్సవాన్ని ఏపీ ప్రభుత్వం ఘనంగా ననిర్వహించింది. ఇందులో భాగంగా ప్రజా శ్రేయస్సుకే విశేష కృషిచేసిన రాయలసీమ వాస్తవ్యులు బాల అకాడమీ డైరెక్టర్ ఎం జె ఎఫ్. లయన్ ఎం.జి.వి.రవీంద్రనాథ్ ఈ అవార్డుకు ఎంపిక కావడం జరిగింది. ప్రతిష్టాత్మకమైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతిభ అవార్డులను కె.ఎస్. లక్ష్మణ్ రావు (మాజీ ఎమ్మెల్సీ గుంటూరు-కృష్ణ) నిర్వహణలో ముఖ్య అతిధులు, మరియు గౌరవ, విశిష్ట అతిధుల సమక్షంలో డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ నేషనల్ ప్రతిభా అవార్డు 2025 ప్రధానం చేయటం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహమ్మద్ నాసిర్ అహ్మద్ ఎమ్మెల్యే (గుంటూరు తూర్పు నియోజకవర్గం), శ్రీమతి గళ్ళ మాధవి ఎమ్మెల్యే (గుంటూరు పశ్చిమ నియోజకవర్గం), తెనాలి శ్రావణ్ కుమార్ ఎమ్మెల్యే (తాటికొండ నియోజకవర్గం) శ్రీ డొక్కా.మాణిక్య వరప్రసాద్ మాజీ ఎమ్మెల్సీ, వి. కన్నా మాస్టర్ (ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ ఏ ఎ న్ యు) కాటూరి వెంకటేశ్వరరావు (స్టేట్ జాయింట్ ట్రెజర్) ఎ.గఫర్ ఎ.గౌరీ కరస్పాండెంట్ (ఎంజి కాలేజ్ ) తదితర ప్రముఖుల చేత అందుకోవడం జరిగింది. ఈ సందర్భముగా పాఠశాల ఉపాధ్యాయులు బృందం కలిసి అవార్డు గ్రహీత అయిన ఎం జీ.వి. రవీంద్రనాథ్ మరియు శ్రీమతి. మాధవీలత ని సన్మాని%శీ%చడము జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.పాఠశాల పూర్వవిద్యార్థులు జె. మనోహర్ 436/440(జూనియర్ బైపీసీ టౌన్ టాపర్), సి. సాయి హర్షిత 463/470 (జూనియర్ ఎంపీసీ )సీనియర్ బైపీసీ విభాగంలో షేక్. మహీన్ 971/1000 యస్. రంషియా ఈ సంవత్సరంలో జరిగిన (2024-25) ఇంటర్మీడి యట్ పరీక్షలో ప్రథమ సంవత్సరంలో బై.పి.సి విభాగంలో 433/440మార్కులు సాధించి కాలేజ్ టాపర్ గా నిలవడం జరిగినది. ఈ సందర్భంగా తమ పాఠశాల విద్యార్థినిని పాఠశాల యాజమాన్యము మరియు ఉపాధ్యాయులు కలిసి సన్మానించి అభినందిం చడము జరిగినది.











## శ్రీ సంకల్ప్ పాఠశాలలో ఘనంగా

# చిన్నారుల గ్రాడ్యుయేషన్ డే.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 15:
నంద్యాల పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్ నందు గల శ్రీ సంకల్ప్ పాఠశాలలో పి. పి. 2 చిన్నారుల గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా శ్రీ సంకల్ప్ పాఠశాలల అధినేత సుధాకర్ వారి సతీమణి ప్రిన్సిపల్ శ్రీమతి రమ్యా రెడ్డి పాఠశాల, బోధనా బోధనేతర సిబ్బంది, చిన్నారులు, వారి తల్లి దండ్రులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా చైర్మన్ వారి సతీమణి..జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.పాఠశాల ప్రాంగణమంతా విద్యార్థుల చిత్రపటాలతో సెల్ఫీ ఫోటో ఫ్రేములతో రంగు రంగుల రమణీయ దృశ్యాలతో కనువిందు చేసింది.స్వాగత నృత్యం, స్నో డాన్స్,మిర్రర్ ఇమేజ్, బెలూన్ డాన్స్, హారర్ మాషప్, ఇంస్టాగ్రామ్ రీల్ మాషప్ లాంటి విభిన్న కార్యక్రమాలు చూపరులను ఔరా అనిపించాయి. చిన్నారుల ఉపన్యాసాలు, చిన్నారులు చైర్మన్ తో ముఖాముఖి సంభాషణ, చిన్నారులతో పాటు తమ తల్లిదండ్రులు వేసిన నృత్యాలు కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణీయంగ నిలిచాయి పి. పి.2 పూర్తి చేసిన చిన్నారి విద్యార్థులకు విభాగల వారీగా వారికి ప్రశంసా పత్రాలను,మేమేంటోలను, చిన్నారుల ఫోటోలతో చేసిన హ్యాండమేడ్ గిఫ్ట్ లను చైర్మన్ శ్రీ సుధాకర్ సర్ గారి చేతుల మీదుగా అందజేశారు.చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో ఇది ఒక కొత్త అధ్యాయానికి నాంది పలికే రోజు అని..ఇది వారి జీవితంలో విజయాలను, ఉత్తేజకరమైన భవిష్యత్తు వైపు దృష్టి పెట్టే మార్గనిర్దేశం ఈ గ్రాడ్యుయేషన్ డే అని ఉపదేశించారు.వచ్చిన అతిథులకు ఉపాహారాలను, పానీయాలను అందజేశారు. ఈ కార్యక్రమము ఆనంద సంబరాలతో విజయవంతంగా ముగిసినది. ఈ కార్యక్రమ విజయానికి తోడ్పడిన ప్రతి ఒక్కరికి పేరు పేరున పాఠశాల యాజమాన్యం వారు ధన్యవాదములు తెలియజేశారు.

## యుగాది క్యాలెండర్ ను ఆవిష్కరించిన తాసిల్దారులు.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 15:** త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి మరియు ఇందు జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా కేంద్రంలోని నంద్యాల రూరల్ తాసిల్దార్ పత్తి శ్రీనివాసులు మరియు అర్బన్ తాసిల్దార్ ప్రియదర్శిని లు త్రైత సిద్ధాంతం తెలుగు యు గాది క్యాలెండర్( త్రైత శకం 47) తెలుగు క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉగాది పండుగ అంటేనే తెలుగువారి పండుగని తెలుగు సంవత్సరం ఈరోజు త్రైత సిద్ధాంతం యుగాది తెలుగు సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించడం చాలా ఆనందంగా ఉందన్నారు. తెలుగు సంవత్సరాది కూడా నేటి నుండే మొదలవుతుందని, అలాంటి గొప్ప పండుగ రోజు త్రైత సిద్ధాంతం క్యాలెండర్లు విడుదల చేయడం అభినందించదగ్గ విషయము అన్నారు. ఈ కార్యక్రమంలో కొలిమిగుండ్ల కమిటీ సభ్యులు నాగేంద్ర శేఖర్ రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అక్రమాలపై, కమిషన్ల పై పెట్టిన శ్రద్ధ..

## మున్సిపల్ పనులపై పెట్టరా..?

**-మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ కలగజేసుకుని ఈ అవినీతి మరియు పనితనం చేతకాని మున్సిపల్ కమిషనర్ను వెంటనే డిస్మిస్ చేయాలి.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 15:** నంద్యాల ఎస్ డి పి ఐ అసెంబ్లీ ఉపాధ్యక్షులు మాజీద్ ఖాన్ మాట్లాడుతూ నిన్న నంద్యాల పట్టణంలోని స్థానిక మున్సిపల్ పార్కు నందు మున్సిపల్ సిబ్బంది తవ్విన గుంత వలన అక్కడ పార్కులో ఆడుకుంటున్న ఒక చిన్న బాలుడు అందులో పడి మరణించడం చాలా బాధాకరమని, అక్కడ పనులు పూర్తయిన తర్వాత కూడా వెంటనే ఆ గుంతను ముయ్యాలని కనీస బాధ్యత మున్సిపల్ కమిషనర్ పైన లేదా అని ఈ సందర్భంగా ప్రశ్నించారు. ఆ బాలుడు నిన్న గుంతలో పడి చనిపోతే వెంటవెంటనే ఈరోజు మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది వచ్చి ఆ గుంతను పూడ్చే పనులు చేస్తున్నారు ఇదే పని మీరు ఆ పని పూర్తి అయిన వెంటనే చేసి ఉంటే ఒక నిండు ప్రాణం బలి ఐయ్యకుండా ఉండేది కదా మీ నిర్లక్ష్యం వలన ఇంకా ఎంతమంది నంద్యాల ప్రజల ప్రాణాలు తీస్తారని ఈ సందర్భంగా ప్రశ్నించారు. ఇంతకుముందు ఈ మున్సిపల్ కమిషనర్ , మున్సిపల్ సిబ్బంది అవినీతి వల్ల ఒక మాజీ సైనికుడు కార్గిల్ వీరుడు దౌలత్ ఖాన్ మరణించిన సంగతి మనకు తెలిసిందే వారి కుటుంబానికి ఇంతవరకు ఈ ప్రభుత్వంఆదుకోలేదు ,ఉద్యోగం హామీ ఇచ్చి కూడా అమలు చేయలేదు మరియు ఈ అవినీతి కమిషనర్ను పై ఎటువంటి చర్యలు తీసుకోలేదు అది మనం మర్చిపోకముందే మళ్లీ ఈ విధంగా ఒక బాలుడు మున్సిపల్ సిబ్బంది మరియు మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యం వల్ల మరణించడం బాధాకరమని, ఈ బాలుడి మరణానికి కారణమైన ఈ దుర్మార్గపు మున్సిపల్ కమిషనర్ని మరియు దీనికి కారణమైన మున్సిపల్ సిబ్బందిని వెంటనే శిక్షించాలని సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున డిమాండ్ చేస్తున్నాము అని తెలిపారు. అదేవిధంగా ఇన్ని అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న మరియు పనితనం చేతగాని ఈ నంద్యాల మున్సిపల్ కమిషనర్ని ఇంకా ఎన్ని రోజులు భరించాలని ప్రజలు వాపోతున్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## వైఎస్ వివేకా హత్య కేసు లో కీలక పరిణామం

**ఉదయ్ కుమార్ కు నోటీసులు జారీ చేసిన సుప్రీంకోర్టు**

**బెయిల్ రద్దు చేయాలంటూ వైఎస్ సునీత పిటిషన్**

**గతంలో దాఖలైన పిటిషన్లతో కలిపి విచారిస్తామన్న ధర్మాసనం**



ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత వైఎస్ వివేకా హత్య కేసు విచారణలో కీలక పరిణామం చోటుచేసుకుంది. అత్యున్నత న్యాయస్థానం ఈ కేసును విచారిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో మంగళవారం వైఎస్ సునీత సుప్రీంకోర్టులో ఓ పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉదయ్ కుమార్ రెడ్డి ప్రస్తుతం బెయిల్ పై బయట ఉన్నారని, ఆయన బెయిల్ ను రద్దు చేయాలని సునీత కోరారు. ఈ పిటిషన్ ను విచారణకు స్వీకరించిన సీజేఐ ధర్మాసనం.. వివేకా హత్యతో ఉదయ్ కుమార్ రెడ్డికి సంబంధం ఏంటని ప్రశ్నించింది. సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా అడిగిన ప్రశ్నకు సునీత తరఫు లాయర్లు బదులిస్తూ.. వివేకా చనిపోయిన తర్వాత జరిగిన నాటకీయ పరిణామాల్లో ఉదయ్ కుమార్ రెడ్డి పాత్ర ఉందన్నారు. వివేకా మరణాన్ని గుండెపోటుగా చిత్రీకరించేందుకు ప్రయత్నించిన వ్యక్తుల్లో ఆయన ఒకరని చెప్పారు. దీంతో ఉదయ్ కుమార్ రెడ్డికి సుప్రీంకోర్టు ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. గతంలో దాఖలైన బెయిల్ రద్దు పిటిషన్లతో కలిపి ఈ పిటిషన్ ను విచారిస్తామని తెలిపింది. అనంతరం వివేకా హత్య కేసు విచారణను వాయిదా వేసింది.

2019 లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు.. మార్చి 15న పులివెందులలోని తన నివాసంలో వైఎస్ వివేకానంద రెడ్డి హత్యకు గురయ్యారు. తొలుత గుండెపోటుతో వివేకా చనిపోయారని ప్రచారం జరిగింది. అయితే, పోస్ట్ మార్టం నివేదికలో గొడ్డలిపోట్ల వల్లే వివేకా చనిపోయారని తేలింది. వివేకా శరీరంపై ఏడు చోట్ల గొడ్డలి గాయాలు ఉన్నాయని వైద్యులు తెలిపారు.

# ఆర్థికాభివృద్ధికి కృషి చే స్తున్న ప్రతి అక్కాచెల్లెమ్మకు అభినందనలు.

### -మాజీ ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిశోర్ రెడ్డి.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 15:** శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ ద్వారా రుణాలను పొందిన ప్రతి అక్కాచెల్లెమ్మ తమ కష్టాన్ని, ప్రతిభను నమ్ముకొని వ్యాపారాలను చేస్తూ ఆర్థికాభివృద్ధి సాధించేందుకు చేస్తున్న కృషి అభినందనీయం అని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని శిల్పా సేవాసమితి కార్యాలయంలో 102 మంది మహిళలకు 15లక్షలా 94వేల రూపాయల విలువగల చెక్కులను రుణాలుగా ఆయన అందజేశారు. ఆనంతరం వివిధ వ్యాపారాలు చేస్తున్న మహిళలు తమ వ్యాపార అనుభవాలను, విజయాలను తెలియజేశారు.

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ..నంద్యాల ప్రజలకు శిల్పా కుటుంబం శిల్పా సేవాసమితిని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. నాటి నుండి నేటి వరకు ఎటువంటి లాభాపేక్షలేకుండా నిస్వార్థంగా వివిధ సేవాకార్యక్రమాలను నిరంతరాయంగా చేపడుతున్నానున్నారు. అయినా తమ సేవలను అడ్డుకొనేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ ద్వార రుణాలు పొందిన ప్రతి అక్కాచెల్లెమ్ములు తమ కష్టాన్ని, ప్రతిభను నమ్ముకొని వ్యాపారాన్ని చేస్తూ తమ కాళ్లపై నిలబడుతూ కుటుంబ ఆర్థికాభివృద్ధికి సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు. మరింత అభివృద్ధి సాధించి అనేక మంది పేద మహిళలకు ఉపాధికల్పించాలని కోరారు. మహిళలు ధైర్యంగా కుటుంబాన్ని నడిపించేందుకు చేస్తున్న ప్రయత్నం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ డైరెక్టర్ పూర్ణిను, మేనేజర్ హరిలీల, శిల్పా సీనాసమితి మేనేజర్ లక్ష్మీనారాయణ, సిబ్బంది, మహిళా బ్యాంక్ ఖాతాదారులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా జిల్లాలో విస్తృతంగా విసిబుల్ పోలీసింగ్.

### -అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు.

### -సైబర్ క్రైమ్ పై అప్రమత్తంగా ఉండండి.





ఆంధ్రజ్యోతి నంద్యాల జిల్లా క్రైమ్ ఏప్రిల్ 15: నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో నేరనివారణ, శాంతిభద్రతల పరిరక్షణ లక్షణంగా విస్తృతంగా విసిబుల్ పోలీసింగ్ నిర్వహించడం జరుగుతుంది ఈ సందర్భంగా పోలీసు అధికారులు ముఖ్యమైన కూడళ్ళు, నేరాలు జరగడానికి అవకాశం ఉన్న ప్రాంతాలలో పర్యటించడంతో పాటు డ్రోన్ కెమెరాలతో చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై నిఘా ఉంచడం జరుగుతుంది.పోలీస్ అధికారులు గ్రామాలలో పర్యటించి గ్రామాలలో ఆధిపత్యాల పోరులో గొడవలకు దిగి విలువైన ప్రాణాలను పోగొట్టుకోవద్దని,వీటివలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం మీ కుటుంబాలలో పిల్లలు ఉన్నత చదువులు చదువుకున్న వారు ఉన్నారని వారికి ఏదైనా ఉద్యోగం వచ్చినప్పుడు కచ్చితంగా పోలీసులు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వవలసి ఉంటుందని ఆ కుటుంబంలో ఎవరి పైన అయినా కేసులు ఉంటే సర్టిఫికెట్ ఇవ్వడం కుదరదున్నారు. పోలీస్ కేసులు ఉంటే తమ పిల్లల భవిష్యత్తు కూడా నాశనం అవుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా తెలియని వ్యక్తులు ఫోన్ చేసి మీరు తక్కువ పెట్టుబడి తో ఎక్కువ ఆదాయం పొందవచ్చునని, అలాగే నీకు బ్యాంకు నుండి లోన్ శాంక్షన్ అయిందని మీ ఫోన్ కు ఓటిపి వస్తుంది చెప్పమని అడుగుతారు, కనుక మీరు ఓటిపి వివరాలను వారికి తెలుపకూడదని చెప్పారు. అలా ఎవరైనా చెప్తే మీ బ్యాంకు అకౌంట్లో డబ్బులు ఖాళీ అవుతాయని అటువంటప్పుడు అప్రమత్తంగా ఉండి 1930కి ఫోన్ చేసి పోలీసులకు వివరాలు తెలిపితే సైబర్ నెరగాళ్ల అకౌంటును సీజ్ చేయడం జరుగుతుందని తద్వారా మీ డబ్బును మీ అకౌంట్లోకి జమ చేసే వీలు ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం వేసవికాలంలో దొంగతనాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉందని కావున ఎవరైనా ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లేటప్పుడు తమ పోలీస్ స్టేషన్ పరిధిలో సమాచారం ఇస్తే ఆ ఇంటిపై పోలీసుల నిఘా ఉంటుందని ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యం చేరాలని తెలియజేయడం జరుగుతుంది.

# అక్రమంగా తొలగించిన వివో ఏ లను విధుల్లోకి తీసుకోవాలి.

### -వెలుగు కార్యాలయానికి తాళం వేసిన సిఐటియు నాయకులు.

**ఆంధ్ర ప్రగతి బేతంచెర్ల ఏప్రిల్ 15:** మండలంలో అక్రమంగా తొలగించిన వివో ఏ లను విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు ఆధ్వర్యంలో సిఐటియు మండల నాయకులు ఎన్ వెంకట రమణ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ నుండి వెలుగు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం వెలుగు కార్యాలయంలోకి ప్రవేశించి ఏపిఎం పై నినాదాలు చేశారు. వెలుగు సిబ్బంది కార్యాలయం అధికారులను బయటకు పంపించి వెలుగు కార్యాలయం కు తాళం వేసి నిరసన కార్యక్రమం తెలియజేశారు.




ఈ సందర్భంగా వివో ఏ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య,సిఐటియు మండల నాయకులు వైబి వెంకటేశ్వర్లు,మధు శేఖర్ లు మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో పనిచేస్తున్న వివోఏలను గ్రామ ఐక్య సంఘాలలో ఎలాంటి తీర్మానాలు లేకుండా, గ్రామ ఐక్య సంఘాలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మండల సమైక్యల తీర్మానం చేసి ఎ పి యం అక్రమంగా తొలగించడం చాలా దారుణం అన్నారు. వివో ఏ లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఏపీఎం నిబంధనలకు విరుద్ధంగా వివో ఏ లను తొలగించడం ఎంత వరకు సమాజమని వారు ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వస్తే గత ప్రభుత్వ హాయంలో ఉన్న నిర్బంధాలు ఉండవని సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మి ఓటు వేస్తే చిరుద్యోగులు అయినా వివో ఏ లను తొలగించడం అన్యాయమని వారు అన్నారు. తొలగింపుల్లో, నియామకాల్లో ఏపీఎం, సీసీలు ఎటువంటి జోక్యం తగదని గ్రామైక్య సంఘాల అభిప్రాయం మేరకే ఇవి జరగాలని కోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ ఇప్పటికీ ఎవరిని కొనసాగించే పరిస్థితి లేదన్నారు.హైకోర్టు తీర్పును కూడా అమలు చేయని పరిస్థితి మండలంలో ఉందన్నారు. తక్షణమే తొలగించిన వివోలను వెంటనే విధులకు తీసుకోవాలని లేని పక్షంలో నిరాహార దీక్షలకు కూర్చోడానికైనా సిద్ధంగా ఉన్నామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివో ఏలు మరియు గ్రామ ఐక్య సంఘాల లీడర్లు, సభ్యులు, సిఐటియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోరుకలు రిజర్వాయర్ మరమ్మతులను పూర్తి చేయాలి.







ఆంధ్ర ప్రగతి పాణ్యం ఏప్రిల్ 15:
ఎస్ ఆర్ బి సి ప్రాజెక్టులో కీలకమైన గోరకల్లు రిజర్వాయర్ నిర్మాణము, మరమ్మత్తులు పూర్తిగా చేసి ఆయకట్టుకు, ప్రజల ప్రాణాలకు భరోసా కల్పించాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అద్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గోరుకల్లు రిజర్వాయర్ మరమ్మత్తులకు తక్షణమే నిధులు విడుదల చేయాలని కోరుతూ రాయలసీమ సాగునీటి సాధన సమితి అనుబంధ సంస్థ ఎస్సార్ బీసీ ఆయకట్టు పరిరక్షణ సమితి ఆద్వర్యంలో మంగళవారం నంద్యాల జిల్లా పాణ్యం మండల తహశీల్దారు కార్యాలయం దగ్గర ఎస్ఆర్బిసి ఆయకట్టు రైతులు ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా బొజ్జా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ..శ్రీబాగ్ ఒడంబడికను గౌరవిస్తూ రాయలసీమలో చేపట్టిన ఏకైక ప్రాజెక్టు ఎస్ ఆర్ బి సి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అంజయ్య ముఖ్యమంత్రిగా ఎస్ ఆర్ బి సి ప్రాజెక్టు నిర్మాణానికి అంకురార్పణ చేశారనీ, ఈ ప్రాజెక్టుకు గుండెకాయ లాంటి గోరకల్లు రిజర్వాయర్ నిర్మాణానికి ఆనాటి ప్రధానమంత్రి పీవీ నరసింహారావు సహకారం అందించిన విషయాన్ని ఆయన గుర్తు చేసారు. వెనకబడిన రాయలసీమలోని 1,90,000 ఎకరాలలో సిరులు కురిపించే అవకాశం ఈ ప్రాజెక్టు కల్పించిందని తెలిపారు.ఎస్ ఆర్ బి సి ఆయకట్టుకు నీరు సకాలంలో సక్రమంగా అందించడానికి కీలకమైనది గోరుకల్లు రిజర్వాయర్. గోరుకల్లు రిజర్వాయర్ భద్రతకు కీలకమైన నిర్మాణాలను ఐదు సంవత్సరాల క్రిందట అర్ధాంతరంగా ఆపారనీ, దీనికి తోడు రిజర్వాయర్ నిర్వహణ లోపాలతో అనేక చోట్ల రిజర్వాయర్ రివిట్మెంట్ కూడా కిందికి జారిందని ఆందోళన వ్యక్తం చేశారు.

శ్రీశైలం రిజర్వాయర్ లో నీరు ఉన్నప్పుడు బనకచెర్ల క్రాస్ రెగ్యులేటర్ నుండి గోరుకల్లు వరకు ఉన్న కాలువ ద్వారా రోజుకు 2 టిఎంసీ ల నీటిని ఈ రిజర్వాయర్లో నింపడానికి అవకాశం ఉందనీ.. అయితే, రిజర్వాయర్ తెగిపోతుందన్న భయంతో కేవలం 1/2 టి ఎం సీ నీటిని మాత్రమే రిజర్వాయర్ లోనికి తీసుకొనివస్తున్నారు... దీని వలన శ్రీశైలంలో వరద ఉన్నప్పటికీ రిజర్వాయర్ లో నీటిని నింపుకొనలేని దుస్తితి ఏర్పడిందన్నారు.

శ్రీశైలంలో వరద ఉన్న సందర్భంలో సకాలంలో గోరుకల్లు నింపలేకపోతే 190000 ఎకరాల ఎస్ ఆర్ బి సి ఆయకట్టు భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గాలేరు నగరి ప్రాజెక్టుకు కీలకమైన గండికోటకు, మైలవరం, ఔక్ రిజర్వాయర్ల కు గోరుకలు రిజర్వాయర్ నుండి కృష్ణా జలాలను పంపాల్సి ఉంటుంది. ఈ రిజర్వాయర్ల ఆధారంగా 150000 ఎకరాలకు పైగా ఆయికట్టుకు సాగునీరు అందించాల్సి ఉంది. అత్యంత కీలకమైన గోరుకల్లు రిజర్వాయర్ భవిష్యత్తు మీద ఆధారపడిన సుమారు మూడు లక్షల ఎకరాల ఆయకట్టు ద్వారా ప్రతి సంవత్సరం 3000 కోట్ల రూపాయల వ్యవసాయ ఉత్పాదన జరుగడమే గాక లక్షలాది ప్రజలకు త్రాగునీరు లభిస్తున్నదన్నారు.

ఈ రిజర్వాయర్ నిర్మాణం, మరమ్మతులు పూర్తిగా చేయకపోతే వ్యవసాయ ఉత్పాధన నష్టం, లక్షలాది ప్రజలకు త్రాగునీరు ఇబ్బందితోపాటు గోరుకల్లు నుండి నంద్యాల పట్టణం వరకు ఉన్న ప్రజల ప్రాణాలకు భరోసా లేకుండా పోతున్న విషయంపై ఆందోళన వ్యక్తం చేస్తూ పాలకులు తక్షణమే ఈ రిజర్వాయర్ భద్రతను గమనంలోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఎస్ ఆర్ బి సి ఆయకట్టు పరిరక్షణ సమితి నాయకులు మాట్లాడుతూ

ప్రభుత్వం తక్షణమే స్పందించి సాగునీటి హక్కులున్న ఎస్ ఆర్ బి సి ప్రాజెక్టు పరిరక్షణకు కీలకమైన గోరుకల్లు రిజర్వాయర్ మరమ్మత్తులకు నిధులు కేటాయించి వచ్చే ఖరీఫ్ సీజన్ కు పనులు పూర్తి చెయ్యాలని డిమాండ్ చేసారు.

అనంతరం పాణ్యం తహశీల్దారు నరేంద్రనాథ్ రెడ్డికి వినతిపత్రం అందచేసారు.ఈ విషయంపై తహశీల్దారు స్పందిస్తూ గోరుకల్లు రిజర్వాయర్ పై రైతులు ఇచ్చిన వినతిపత్రంను జిల్లా కలెక్టర్ కు మరియు ఇరిగేషన్ డిపార్ట్ మెంట్ కు పంపుతామని తెలిపారు.

ఈ ధర్నా కార్యక్రమంలో ఎస్సార్ బీసీ ఆయకట్టు పరిరక్షణ సమితి నాయకులు మురళీనాథ్ రెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, యాగంటి బసవేశ్వర రైతు సంఘం కన్వీనర్ కొండారెడ్డి, శేషారెడ్డి,సమాజ్ వాది పార్టీ నాయకులు శివకృష్ణాయాదవ్, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ప్రతినిధి వనం వెంకటాద్రి, నంద్యాల జిల్లా కార్యదర్శి ప్రతాప్ , నెరవాడ ప్రసాద్ రెడ్డి, సూర్యమహేశ్వరరెడ్డి, మహిళా నాయకురాలు సీతక్క, ఎరువ రామచంద్రారెడ్డి, న్యాయవాది అసదుల్లా, కొణిదేడు శంకరయ్య మరియు ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

# జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం

### -ప్రారంభించిన మార్క్ ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి, ఎన్ఎండి ఫయాజ్.







**ఆంధ్ర ప్రగతి గోస్పాడు ఏప్రిల్ 15:**
గోస్పాడు మండల కేంద్రంలో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని మార్క్ ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల రైతు సేవ కేంద్రాల ద్వారా ప్రభుత్వమే జొన్నలు కొనుగోలు చేస్తుందని, ఒక క్వింటానికి రూ.,3371 లతోపాటు రవాణా సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేస్తుందని, అంతేకాకుండా హమాలీల కొరత ఉన్నందువల్ల మొదట ఆ హమాలీ ఖర్చులు రైతే భరాయిస్తే,కొనుగోలు చేసిన జొన్నల డబ్బులు క్వింటానికి రూ.,3371 లతోపాటు హమాలి ఖర్చులను కలిపి నేరుగా సంబంధిత రైతు బ్యాంకు అకౌంట్లోనే జమ చేయబడుతుందని, అది కూడా జొన్నలు కొనుగోలు చేసిన రోజు మినహాయించి కేవలం 3 నుంచి 5 రోజులలోపే జమ చేయబడుతుందని అన్నారు. జిల్లావ్యాప్తంగా ప్రభుత్వమే 30 వేల టన్నుల జొన్నలు కొనుగోలు చేస్తుందని, అందులో భాగంగానే గోస్పాడు మండలంలోని ప్రతి గ్రామంలో రైతు సేవ కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తామని అందుకు రైతు పంటకు సంబంధించి ఈక్రాప్ నమోదు చేసుకొని ఉండాలని ఏవైనా సందేహాలు ఉంటే ఆధార్ కార్డు తీసుకొని, గ్రామ, మండల సంబంధిత వ్యవసాయ అధికారులను సంప్రదించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మార్క్ ఫెడ్ మేనేజరు హరినాథ్ రెడ్డి, జిల్లా సివిల్ సప్లై మేనేజరు రాజు నాయక్, ఆళ్లగడ్డ వ్యవసాయ శాఖ ఏ డి ఏ రామ్మోహన్ రెడ్డి , గోస్పాడు మండల కన్వీనర్ కాటంరెడ్డి తులసీశ్వర్ రెడ్డి మండల, ఆయా గ్రామాల వ్యవసాయ అధికారులు, అన్ని గ్రామాల టిడిపి నాయకులు, కార్యకర్తలు, రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.








# విశాఖ టూ అమరావతి..వయా హైదరాబాద్

### చుట్టూ తిరిగి రావాల్సిన దుస్థితిపై గంటా పోస్ట్

విశాఖపట్టణం,ఏప్రిల్15ఆంధ్ర ప్రగతి

విశాఖ నుంచి అమరావతికి చేరాలంటే హైదరాబాద్ చుట్టూ తిరిగి వెళ్లాల్సి రావడం బాధాకరమని తెదేపా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఈరోజు తనకు స్వయంగా ఎదురైన అనుభవాన్ని ఆయన 'ఎక్స్'లో షేర్ చేసుకున్నారు. 'ఉదయం 8గంటలకు విశాఖ ఎయిర్‌పోర్టుకు వచ్చిన తాను విమానంలో హైదరాబాద్ విమానాశ్రయానికి చేరి అక్కడి నుంచి విజయవాడ విమానం క్యాచ్ చేసి గన్నవరంలో




దిగేసరికి మధ్యాహ్నం ఒంటిగంట అయ్యింది. సీఎం చంద్రబాబు గారితో సాయంత్రం సమావేశం కావడానికి విశాఖ నుంచి బయల్దేరిన సీఐఐ, ఫిక్కీ వంటి ట్రేడ్ ప్రతినిధులు సైతం నాలాగే హైదరాబాద్ మీదుగా విజయవాడకు చేరుకున్నారు. విశాఖ-విజయవాడ మధ్య ఉదయం వేళల్లో నడిచే రెండు విమానాలు రద్దు చేయడంతో ఈ పరిస్థితి తలెత్తింది. దురదృష్టవశాత్తు ఈరోజు మంగళవారం కావడంతో వందేభారత్ రైలు కూడా లేకపోవడంతో రెండు విమానాలు మారి విజయవాడ చేరాల్సి వచ్చింది. ఇదీ విశాఖ విమాన ప్రయాణికుల దుస్థితి అని పేర్కొన్నారు. అలాగే, తన ట్వీట్‌ను సీఎం చంద్రబాబు, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రి నారా లోకేశ్‌లకు ట్యాగ్ చేశారు. దీంతో పాటు- తాను రెండు విమానాల్లో ప్రయాణించేందుకు తీసుకున్న టికెట్లను సైతం గంటా షేర్ చేశారు.

# పోలవరంలో నేడు కేంద్రబృందం పర్యటన

## డయాఫ్రమ్ వాల్ నాణ్యతను పరిశీలించనున్న నిపుణులు



ఏలూరు, **ఏప్రిల్ 15 ఆంధ్ర ప్రగతి:** నేటినుంచి పోలవరంలో కేంద్ర నిపుణుల బృందం పర్యటించనుంది. గ్యాప్–1, గ్యాప్–2 ప్రాంతాల్లో నిర్మిస్తున్న డయాఫ్రమ్ వాల్ పనుల నాణ్యత ఈ బృందం పరిశీలించనుంది. అల్లూరి జిల్లా దండంగి గ్రామం వద్ద స్పిల్‌వే సమీపంలో ఉంచిన మట్టి నిల్వల నుంచి శాంపిల్స్ సైతం సేకరించనున్నారు. ఈ బృందంలో కేంద్ర మెటీరియల్ అండ్ సాయిల్ రిసెర్చ్ సెంటర్ నిపుణులు బి.సిద్ధార్థ్ హెడావో, సైంటిస్టు, ఏఆర్వో విపుల్ కుమార్ గుప్తాలు ఉన్నారు. త్వరలోనే మరోసారి ప్రాజెక్టు ప్రాంతంలో విదేశీ నిపుణుల బృందం కూడ పర్యటనకు రానుంది. అయితే, పోలవరం పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా వేగవంతంగా నిర్మాణాలు పూర్తి చేసేందుకు ఏపీ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇప్పటికే కొత్తగా నిర్మిస్తున్న డయాఫ్రం వాల్ నిర్మాణ పనులను కాంట్రాక్టు సంస్థలు వేగవంతం చేశాయి. గ్యాప్–1, గ్యాప్–2 ప్రాంతాల్లో నిర్మిస్తున్న డయాఫ్రమ్ వాల్ నిర్మాణంలో తీసుకుంటు–న్న జాగ్రత్తలను కేంద్ర నిపుణుల బృందానికి వివరించనున్నారు. తన హాయంలోనే ఈ పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించుకున్నారు. అందులో భాగంగానే ప్రాజెక్టు పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి.

## హెలికాప్టర్ విండో షీల్డ్‌కు క్రాక్ ఘటనపై

# విచారణకు ఆదేశించిన ప్రభుత్వం



అమరావతి **ఏప్రిల్ 15 ఆంధ్ర ప్రగతి:** శ్రీ సత్యసాయి జిల్లాలోని రామగిరి మండలం పాపిరెడ్డిపల్లి సమీపంలో మాజీ ముఖ్యమంత్రి, వైస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ప్రయాణించిన హెలికాప్టర్ విండో షీల్డ్ కు ఎయిర్ క్రాక్ ఘటనపై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ సంఘటనపై మరిన్నీ వివరాలు తెలియజేయాలని పైలెట్, కోపైలెట్ కు నోటీసులు ఇచ్చినట్లు సమాచారం. దీనికి సంబంధించి 16న విచారణకు హాజరు కావాలని చెప్పినట్లు తెలుస్తుంది. రెండు రోజుల క్రితం నోటీసులు ఇచ్చినట్లు సమాచారం. అయితే, రామగిరిలోని పాపిరెడ్డిపల్లిలో టీడీపీ నేతల దాడుల్లో మరణించిన వైసీపీ కార్యకర్త లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించడానికి బెంగళూరు నుంచి ప్రత్యేక హెలీకాప్టర్ లో వైఎస్ జగన్ రామగిరి వెళ్లారు. లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించిన తర్వాత తిరుగు ప్రయాణంలో జగన్ హెలికాప్టర్ లో సాంకేతిక సమస్య ఏర్పడింది. దీంతో రోడ్డు మార్గంలో వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ కారులో తిరిగి వెళ్లి పోయారు.

# అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమం

**మే 2న రానున్న ప్రధాని మోడీ**

**మంత్రులు పనితీరు మార్చుకోవాల్సిందే**

**కేబినేట్ భేటీ తరవాత మంత్రులతో చంద్రబాబు**



అమరావతి **ఏప్రిల్ 15 ఆంధ్ర ప్రగతి:**
ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమరావతి పునఃనిర్మాణంపై పరత్యేక దృష్టిసారించింది.. ఇప్పటికే పలు రకాల పనులకు సీఆర్డీఏ అథారిటీ, ఏపీ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాయి.. అయితే, గతంలో అమరావతి శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన ప్రధాని నరేంద్ర మోడీ.. ఇప్పుడు, అమరావతి పునఃనిర్మాణానికి కూడా రాబోతున్నారు.. మే 2వ తేదీన అమరావతిలో ప్రధాని నరేంద్రమోడీ పర్యటన కొనసాగనుంది.. అమరావతి పునర్నిర్మాణ పనుల్లో భాగంగా మోడీ పర్యటన ఉంటుందని సీఎం చంద్రబాబు నాయుడు మంత్రులకు తెలిపారు.. మూడేళ్లలో శాశ్వత సచివాలయం, అసెంబ్లీ , హైకోర్టు, రహదారులు పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు వివరించారు ఇంఛార్జ్ మంత్రుల పర్యటనల్లో మూడు పార్టీల నేతల భాగస్వామ్యం ఉండాలని స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు నాయుడు.. రెవెన్యూ సంబంధిత అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.. రెవెన్యూ సమస్యల్లో పోలీసుల జోక్యం అంశాలను పరిష్కరించాలన్న సీఎం. సూర్యఘర్ పథకం అమలు మరింత వేగం పెంచాలని దిశానిర్దేశం చేశారు.. వచ్చే నెల 2వ తేదీన ఏపీకి ప్రధాని నరేంద్ర మోడీ వస్తారని ఈ సందర్భంగా మంత్రులకు వివరించారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. కాగా, కేబినెట్ భేటీ– ముగిసిన తర్వాత మంత్రులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. కొన్ని విషయాల్లో ఎన్నిసార్లు చెప్పినా మార్పు రాదా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.. తిరుపతిలో గోవుల మృతిపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అసత్య ప్రచారాన్ని తిప్ప కొట్టడంలో మంత్రులు వైఫల్యం చెందారని మండిపడ్డారు. దేశంలో ఎక్కడా అమలు చేయలేని సంక్షేమ కార్యక్రమాలు మనం అమలు చేస్తుంటే.. ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మంత్రులు విఫలం అవుతున్నారని దుయ్యబట్టారు.. జిల్లాలు యూనిట్‌గా తీసుకొని పార్టీ.. ప్రభుత్వం.. మంత్రులు సమన్వయంతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకుని వెళ్లాలన్నారు.. అంతేకాదు.. ఎన్నిసార్లు చెప్పినా మంత్రుల తీరిలో మార్పు రావడం లేదంటూ అసహనం వ్యక్తం చేశారు.. వ్యక్తిగత కార్యదర్శులు, వోఎస్‌డీలు చేస్తున్న తప్పులు ప్రభుత్వంపై పడుతున్నాయి.. వాటిని సరిదిద్దుకోవాలని హెచ్చరించారు సీఎం చంద్రబాబు.

## ఆరేళ్ల కనిష్ఠానికి రిటైల్ ద్రవ్యోల్బణం... ఊరటనిచ్చిన మార్చి

**ఏప్రిల్ 15 ఆంధ్ర ప్రగతి:**
దేశ ప్రజలకు కాస్త ఊరట లభించింది. రిటైల్ ద్రవ్యోల్బణం దాదాపు ఆరేళ్ల కనిష్ఠ స్థాయికి పడిపోయింది. ప్రధానంగా కూరగాయలు, ప్రొటీన్లు అధికంగా ఉండే ఆహార పదార్థాల ధరలు తగ్గడంతో మార్చి నెలలో వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత రిటైల్ ద్రవ్యోల్బణం 3.34 శాతంగా నమోదైంది. ఇది ఫిబ్రవరిలో 3.61 శాతంగా, గతేడాది (2024) మార్చిలో 4.85 శాతంగా ఉంది.తాజా గణాంకాల ప్రకారం, 2019 ఆగస్టు నెలలో నమోదైన 3.28 శాతం తర్వాత రిటైల్ ద్రవ్యోల్బణం ఇంత తక్కువ స్థాయికి చేరడం ఇదే తొలిసారి. ఆహార పదార్థాల ద్రవ్యోల్బణం కూడా గణనీయంగా తగ్గింది. ఫిబ్రవరిలో 3.75 శాతంగా ఉన్న ఆహార ద్రవ్యోల్బణం మార్చిలో 2.69 శాతానికి దిగివచ్చింది. గతేడాది మార్చిలో ఇది ఏకంగా 8.52 శాతంగా ఉండటం గమనార్హం. కూరగాయలు, పప్పుధాన్యాలు వంటి ప్రొటీన్ ఆధారిత ఉత్పత్తుల ధరలు తగ్గడమే ఇందుకు ప్రధాన కారణంగా అధికారిక గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.మరోవైపు, టోకు ధరల సూచీ (డబ్ల్యూపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం కూడా మార్చిలో తగ్గుముఖం పట్టింది. ఆరు నెలల కనిష్ఠ స్థాయికి చేరుతూ మార్చిలో టోకు ద్రవ్యోల్బణం 2.05 శాతంగా నమోదైంది. ఫిబ్రవరిలో ఇది 2.38 శాతంగా ఉంది. గతేడాది మార్చిలో టోకు ద్రవ్యోల్బణం కేవలం 0.26 శాతంగా నమోదైంది. కూరగాయలు, బంగాళాదుంపలు, ఇతర ఆహార పదార్థాల ధరలు తగ్గడం టోకు ద్రవ్యోల్బణం తగ్గడానికి దోహదపడింది.

# వితంతు పునర్వివాహం కోసం పోరాడిన మహానుభావుడుకందుకూరి వీరేశలింగం పంతులు

## నేడు సంఘసంస్కర్త వీరేశలింగం పంతులు జయంతి



రాజమండ్రి, **ఏప్రిల్ 15 ఆంధ్ర ప్రగతి:**
కందుకూరి వీరేశలింగం పంతులు ఎన్నో సామాజిక రుగ్మతలను నిలదీశారు. వాటిని అడ్డుకున్నారు. ప్రజల్లో ఉన్న మూఢాచారాలను నిలదీసారు. తనవంతుగా సంస్కరణలతో ముందుకు సాగారు. వింతతు వివాహాలను ప్రోత్సహించి సమజాంలో ఆడపిల్లలకు రోణగా నిలిచారు. వీరేశలింగం పంతులు 1848 ఏప్రిల్ 16 న రాజమండ్రిలో పున్నమ్మ, సుబ్బారాయుడు దంపతులకు జన్మించారు. వీరి పూర్వీకులు ఇప్పటి ప్రకాశం జిల్లా లోని కందుకూరు గ్రామం నుండి రాజమండ్రికి వలస వెళ్ళడం వలన వారికి ఈ ఇంటి పేరు స్థిరపడిపోయింది. ఆయన సంఘ సంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి. సాహితీ వ్యాసారంగంలో ఎక్కువగా కృషి చేసాడు. తెలుగు జాతికి నవయుగ వైతాళికుడుగా ప్రసిద్ధి. వీరేశలింగం స్త్రీవిద్యకై ఉద్యమించి, ప్రచారం చెయ్యడమే కాక, బాలికల కొరకు పాఠశాలను ప్రారంభించాడు. మగపిల్లలతో ఆడపిల్లలు కలిసి చదువుకునే సహ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టాడు కూడా. అంటరాని కులాలకు చెందిన పిల్లలను కూడా చేర్చుకుని మిగతా పిల్లలతో కలిపి కూర్చోబెట్టేవాడు. వారికి ఉచితంగా చదువు చెప్పడంతో పాటు పుస్తకాలు, పలకా బలపాలు కొనిచ్చేవాడు. అప్పటి సమాజంలో బాల్యంలోనే ఆడపిల్లలకు పెళ్ళిళ్ళు చేసేవారు. కాపురాలకు పోకముందే భర్తలు చనిపోయి, వితంతువులై, అనేక కష్టనష్టాలు ఎదుర్కొనే వారు. దీనిని రూపుమాపేందుకు వితంతు పునర్వివాహాలు జరిపించాలని ప్రచారం చేయటమే కాకుండా ఎన్ని కష్టాలెదురైన ఆచరణలో పెట్టాడు. వీరేశలింగానికి నాలుగేళ్ళ వయసులో తండ్రి చనిపోయాడు. పెదతండ్రి, నాయనమ్మల పెంపకంలో అల్లారుముద్దుగా పెరిగాడు. ఐదో యేట బడిలో చేరి, బాలరామాయణం, ఆంధ్ర నామ సంగ్రహం, అమరం, రుక్మిణీ కళ్యాణం, సుమతీ శతకం, కృష్ణ శతకం మొదలైనవి నేర్చుకున్నాడు. పన్నెండో యేట రాజమండ్రి ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీషు చదువులో చేరాడు. చిన్నప్పటినుండి, అన్ని తరగతులలోనూ, ప్రథమ శ్రేణిలోనే ఉండేవాడు. తన పదమూడో యేట బాపమ్మ (కందుకూరి రాజ్యలక్ష్మమ్మ) అనే ఎనిమిదేళ్ళ అమ్మాయితో బాల్యవివాహ మయింది. పెరిగి పెద్దయ్యాక వీరేశలింగం ఇటువంటి దురాచారాల నిర్మూలనకే కృషి చేసాడు. చదువుకునే రోజుల్లో కేశుబ్ చంద్ర సేన్ రాసిన పుస్తకాలు చదివి ప్రభావితుడయ్యాడు. విగ్రహారాధన, పూజలు మొదలైన వాటి మీద నమ్మకం తగ్గడమే కాక, దయ్యాలు, భూతాలు లేవనే అభిప్రాయానికి వచ్చాడు. ప్రజలకు అది నిరూపించడానికి అర్ధరాత్రి శ్మశానానికి వెళ్ళేవాడు. ఉపాధ్యాయుడిగా పిల్లలకు పాఠాలతో పాటు, సంఘ సంస్కరణ భావాలను బోధించాడు. సమాజంలోని దురాచారాలపై తన భావాలను వ్యాప్తి చెయ్యడానికి 1874 అక్టోబరులో వివేకవర్ధని అనే పత్రికను ప్రారంభించాడు. ఆంధ్ర దేశంలో బ్రహ్మసమాజం స్థాపించాడు. యువజన సంఘాల స్థాపన కూడా వీరేశలింగం తోనే మొదలయింది. సమాజ సేవ కొరకు హితకారిణి అనే ధర్మ సంస్థను స్థాపించి, తన యావదాస్తిని దానికి ఇచ్చేసాడు. 25 సంవత్సరాల పాటు రాజమండ్రిలో తెలుగు పండితుడిగా పనిచేసి, మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో తెలుగు పండితుడిగా ఐదేళ్ళు పనిచేసాడు. ఆయన 130 కి పైగా గ్రంథాలు వ్రాసాడు. అన్ని గ్రంథాలు వ్రాసిన వారు తెలుగులో అరుదు. రాజశేఖర చరిత్ర అనే నవల, సత్యరాజా పూర్వ దేశయాత్రలు ఆయన రచనలలో ప్రముఖమైనవి. అనేక ఇంగ్లీషు, సంస్కృత గ్రంథాలను తెలుగులోకి అనువదించాడు. బడి పిల్లల కొరకు వాచకాలు వ్రాసాడు. స్వీయ చరిత్ర వ్రాసాడు. ఆంధ్ర కవుల చరిత్రను కూడా ప్రచురించాడు.

# పెరుగుతున్న విద్యుత్ వినియోగం

**మండుటెండలతో అధిక వాడకం**



అమరావతి **ఏప్రిల్ 15 ఆంధ్ర ప్రగతి:** ఎపిలో ఇటీవల విద్యుత్ కోతల కారణంగా ఉత్పత్తి కూడా తగ్గడంతో సరఫరాలో తీవ్రిబ్బందులు తప్పడం లేదు. నానాటికీ పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా సదరన్ డిస్కం పరిధిలోని జిల్లాల్లో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతోంది. గతేడాది మార్చితో పోల్చుకుంటే ఈ ఏడాది మార్చిలో యూనిట్లు అధికంగా వినియోగించారు. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచే ఉష్ణోగ్రతలు పెరుగు తూ వచ్చాయి. మార్చిలో గణనీయంగగా పెరిగిన ఎండలతో ఇనియోగం ఆ మేరకు పెరిగింది. దీంతో ప్రజలు ఫ్యాన్లు, ఏసీలు, కూలర్ల వినియోగం పెంచారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టే పనిలో ఉన్నారు. కోతలతో పాటు వినియోగం తగగ్గించాలని సూచిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ విద్యుత్ వినియోగం పెరిగినందున గ్రామీణ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచకపోతే సరఫరాలో ఆటంకాలు ఏర్పడే ప్రమాదం ఉందని అధికారులు అంటున్నారు. గతంలో ఎన్నడూ ఇంతగా వినియోగంలేదని విద్యుత్‌శాఖ గణాంకాలు తెలుపుతున్నాయి. పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి అనుగుణంగా ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం రాష్ట్రంలో విద్యుదుత్పత్తి, సరఫరా బాగానే ఉన్నా, ట్రాన్స్‌ఫార్మర్ల సంఖ్యను తగినంతగా పెంచుకోకుంటే అవి తరచూ పేలిపోయే ప్రమాదం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు తీవ్ర వేడి కొనసాగడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. మధ్యాహ్న సమయంలో ఇంటి నుంచి బయటకు రావడానికే భయపడుతున్నారు. కోస్తా, రాయలసీమల్లో పలు చోట్ల 40 డిగ్రీలకు చేరువవుతోంది. మరో రెండుమూడు రోజులు ఎండ తీవ్రత పెరగనుందని వాతావరణ శాఖ తెలిపింది. ఇప్పుడే ఇలా ఉంటే ఇక మే నెలలో ఎలా ఉంటుందోనని ప్రజలు భయపడుతున్నారు. మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకూ రోడ్లపై జనసంచారం కనిపించట్లేదు. భూగర్భజలాలు అడుగంటడం, భూతాపం పెరిగిపోవడంతో మంచినీటిసమస్య కూడా అధికం అవుతున్నది. బోర్లువేసి నీటిసమస్య కొంత తగ్గించాలని భావించినా ఎంత లోతుకు తవ్వినా నీళ్లు రాని పరిస్థితులు దాపురించాయి. వేసవి తాపంనుంచి ఉపశమనం పొందేందుకు ప్రభుత్వాలపరంగా ప్రత్యామ్నాయ ప్రణాళికలు లేవు. రాష్ట్రంలోని జలాశయాల్లో కూడా నీటివనరులు వేసవి తాపానికి ఆవిరి అవుతున్నాయి. మండుతున్న ఎండలు అటు శారీరక అస్వస్థతలు పెంచడంతో పాటు ప్రజల దాహార్తిని కూడా పెంచుతున్నాయి. ఉష్ణోగ్రతకు పక్షులు, పశువులు అసువులు బాస్తున్నాయి. ఉదయం పదిగంటలు దాటినప్పటినుంచీ రహదారులన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఉష్ణోగ్రత ప్రభావం, వడగాడ్పులు తీవ్రతరం కావడంతో రాష్ట్రంలో రేడియేషన్ ప్రభావం కూడా పెరుగుతున్నదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# నిర్దోషి అయితే కాకాణి ఎందుకు పారిపోయినట్లు?

## మోహిల్ ఛోక్సీని మించిన మోసగాడు కాకాణి -మండిపడ్డ మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్



నెల్లూరు, **ఏప్రిల్ 15 ఆంధ్ర ప్రగతి:**మాజీ మంత్రి కాకణి గోవర్ధన్ రెడ్డి మోసాలకు వ్యతిరేకంగా పోరాడిన తనపై అక్రమ కేసులు పెట్టించారని మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపించారు. తాను నిర్ధోషినని చెప్పుకునే కాకణి నెల్లూరు నుంచి ఎందుకు పారిపోయారని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రశ్నించారు. కరోనా ఆనందయ్య మందు కేసులో మంగళవారం నెల్లూరు రైల్వే కోర్టుకు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హాజరయ్యారు. నర్మదా రెడ్డి ఆనందయ్య మందును ఆన్‌లైన్లో అమ్మకాలు పెట్టారని చెప్పారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. కాకణి లాంటి పనికిమాలిన వ్యక్తులను మంత్రులుగా, జిల్లా అధ్యక్షుడిగా జగన్ చేశారని మండిపడ్డారు. వైఎస్ భారతి గురించి మాట్లాడిన టీడీపీ నాయకులను పార్టీ నుంచి తీసేసిన నేత చంద్రబాబు అని చెప్పారు. వల్లభనేని వంశీ, కాకణి లాంటి నేతలు ఇళ్లల్లో ఆడవాళ్లను తిడితే జగన్ అసెంబ్లీలో నవ్వుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెహుల్ చొక్సీ పంజాబ్ నేషనల్ బ్యాంక్ మోసగాడు, బాంబు బ్లాస్టింగ్ కేసులో ఉన్నా వారిని సైతం పోలీసులు పట్టుకున్నారని.. కానీ కాకణి మాత్రం పోలీసులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతున్నారంటే అంతకుమించిన ఘనుడు కాకణి అని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. కాకణి తన మీద 17 కేసులు పెట్టించారని అన్నారు. తాను కాకణిపై చేస్తున్న విమర్శలకు తనను, తన తల్లిదండ్రులను సైతం అసభ్యంగా తిట్టారని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తనను కాకాని తిట్టించిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే భాషా, ఎమ్మెల్సీలను ఇలానే తిట్టిస్తాను బరిస్తారా అని ప్రశ్నించారు. పట్టపగలు అనుమతులు లేకుండా క్వార్జిని కాకణి దోచుకున్నారని ఆరోపించారు. రౌడీలు, హిజ్రాలను పంపి తనను బద్నామ్ చేయాలని చూశారని అన్నారు. అలాంటి వ్యక్తిని జిల్లా అధ్యక్షుడిగా పెట్టిన వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆలోచించాలని అన్నారు. తప్పుచేసిన కాకణి పోలీసులకు దొరకకుండా పారిపోయి తిరుగుతున్నారని ఆరోపించారు. మీడియా ముందు మాట్లాడే వైసీపీ నేతలు.. కాకణి తప్పు చేయకపోతే పోలీసులకు అప్పగించాలని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సవాల్ విసిరారు. కాకణి చేసిన పాపాలకు తానే అనుభవిస్తున్నాడని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. తన మీద కాకణి తప్పుడు కేసులు పెడితే పోలీస్ స్టేషన్‌లో పోలీసులకు సహకరించానని తెలిపారు. కాకాణి, వంశీ వంటి నేతలను జగన్ అదుపు చేయలేదని.. అందుకే వైసీపీ 11 సీట్లకు మాత్రమే పరిమితమైందని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. 61వేల టన్నుల క్వార్ట్జ్ అక్రమంగా తవ్వేశారని 2003లోనే మైనింగ్ అధికారులు ఫిర్యాదు చేశారని.. అప్పట్లో పోలీసులు పట్టించుకోలేదన్నారు. నేదురుమల్లి, ఆనం బ్రదర్స్‌తో తాను ధీటు–గా పోరాడానని గుర్తుచేశారు. ఎన్నడూ లేని విధంగా కాకాణి తనపై 17 అక్రమ కేసులు పెట్టించారని మండిపడ్డారు. తాను ధీటు–గా ఎదుర్కొన్నానని..కాకాణిలా పారిపోలేదని.. పోలీసులకు సహకరించానని తెలిపారు. వైసీపీ నేతలు తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఇది బౌలర్లమ్యాచ్...

## స్వల్ప స్కోరును కాపాడుకున్న కింగ్స్

## చాహల్ చమక్ జూ కోల్‌కతాకు భంగపాటు





చండీగఢ్: ధనాధన్ ఫార్మాట్‌లో నిజంగా ఇది అద్భుతమే. 200కి పైగా స్కోర్లు చేసినా గెలవడంపై సందేహాలు నెలకొన్న వేళ.. లోస్కోరింగ్ థ్రిల్లర్ అభిమానులను ఉర్రూతలూగించింది. తమ చివరి మ్యాచ్‌లో 245 పరుగులు బాదినా పంజాబ్ కింగ్స్ ఓడిన విషయం తెలిసిందే. కానీ మంగళవారం కోల్‌కతాతో జరిగిన మ్యాచ్‌లో కేవలం 111 రన్స్ మాత్రమే సాధించి.. తమ బౌలర్ల ప్రతిభతో కాపాడుకున్న తీరు మాత్రం ఔరా.. అనిపించక మానదు. భీకర బ్యాటింగ్ లైనప్ కలిగిన కేకేఆర్‌కు ముకుతాడు వేసిన స్పిన్నర్ చాహల్ (4/28) గేమ్‌చేంజర్‌గా నిలిచాడు. చివర్లో రస్సెల్ (17) కాస్త భయపెట్టినా పంజాబ్ 16 పరుగుల తేడాతో అపూర్వ విజయం దక్కించుకుంది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్ 15.3 ఓవర్లలో 111 పరుగులకు కుప్పకూలింది. ప్రభ్‌సిమ్రన్ (15 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సర్లతో 30), ప్రియాన్ష్ ఆర్య (12 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్సర్‌తో 22), శశాంక్ సింగ్ (17 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్‌తో 18) మాత్రమే రాణించారు. ఆ తర్వాత ఛేదనలో కోల్‌కతా 15.1 ఓవర్లలో 95 పరుగులకే కుప్పకూలింది. రఘువంశీ (37), రహానె (17) ఆకట్టుకున్నారు. జాన్సెన్‌కు మూడు వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా చాహల్ నిలిచాడు.

**పంజాబ్ మాయ:** 112 పరుగుల ఛేదనను కోల్‌కతా సునాయాసంగా ముగిస్తుందనే అంతా భావించారు. కానీ పంజాబ్ బౌలర్లు కూడా అదరగొట్టారు. ముఖ్యంగా స్పిన్నర్ చాహల్ కేకేఆర్‌ను బెదరగొట్టాడు. తొలి రెండు ఓవర్లలో ఓపెనర్లు నరైన్ (5), డికాక్ (2) వికెట్లను కోల్పోవడంతోనే పంజాబ్ విజయంపై ఆశలు పెరిగాయి. కానీ రఘువంశీ, రహానె నిలకడగా ఆడడంతో కోల్‌కతా గెలుపుపై ఎవరికీ సందేహం కలుగలేదు. ఇద్దరూ ఎలాంటి ఇబ్బంది లేకుండా బౌండరీలతో ముందుకు సాగారు. అయితే 8వ ఓవర్‌లో రహానెను చాహల్ ఎల్బీ చేయడంతో ఒక్కసారిగా మ్యాచ్ మలుపు తిరిగింది. వాస్తవానికి రహానె రివ్యూ కోరుకుంటే ఫలితం అతడికి అనుకూలంగానే వచ్చేది. ఇక ఆ తర్వాత పంజాబ్ బౌలర్ల హవా సాగింది. ధాటిగా ఆడుతున్న రఘువంశీని కూడా చాహల్ అవుట్ చేయగా, వెంకటేశ్ అయ్యర్ (7)ను మాక్స్‌వెల్ ఎల్బీ చేయడంతో కేకేఆర్‌లో వణుకు ఆరంభమైంది. దీనికి తోడు చాహల్ ఒకే ఓవర్‌లో రింకూ (2), రమణ్‌దీప్ (0)లను అవుట్ చేసి ఒక్కసారిగా ఆశలు రెట్టింపు చేశాడు. ఓ దశలో కేకేఆర్ 79/8 స్కోరుతో నిలిచింది. అప్పటికి 42 బంతుల్లో 33 పరుగులు కావాల్సి ఉండగా.. 14వ ఓవర్‌లో రస్సెల్ విరుచుకుపడ్డాడు. అప్పటివరకు మూడు ఓవర్లలో నాలుగు వికెట్లు తీసిన చాహల్ ఈ ఓవర్‌లో 6,6,4తో 16 రన్స్ సమర్పించుకున్నాడు. దీంతో కేకేఆర్‌పై ఒత్తిడి తగ్గడంతో పంజాబ్ ఆశలు గల్లంతే అనిపించింది. అయినా పట్టు విడువకుండా 15వ ఓవర్‌లో అర్ష్‌దీప్ మెయిడిన్ వికెట్ తీయగా.. ఆ వెంటనే రస్సెల్‌ను జాన్సెన్ బౌల్డ్ చేయడంతో స్టేడియంలో పంజాబ్ సంబరాలు మిన్నంటాయి.

**వికెట్లు టపటపా..:** బ్యాటింగ్‌కు అనుకూలిస్తుందనుకున్న పిచ్‌పై కోల్‌కతా బౌలర్లు అద్భుతం చేశారు. భారీ స్కోరు ఆలోచనలో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పంజాబ్ కింగ్స్ జట్టు వీరి ధాటికి ఉక్కిరిబిక్కిరైంది. తమ చివరి మ్యాచ్‌లో సన్‌రైజర్స్‌పై 245 రన్స్ సాధించిన కింగ్స్ ఈసారి ఓ దశలో వంద పరుగులకైనా చేరుతుందా? అనిపించింది. మొదట ఓపెనర్లు ప్రభ్‌సిమ్రన్, ప్రియాన్ష్ ఆర్య ఆడిన తీరుకు.. ఆ తర్వాత మైదానంలో వికెట్ల జాతరకు సంబంధం లేకుండా పోయింది. ప్రతీ బ్యాటర్ భారీ షాట్లకు వెళ్లి మూల్యం చెల్లించుకున్నారు. 36 పరుగుల వ్యవ?ధిలోనే పంజాబ్ చివరి ఆరు వికెట్లను కోల్పోవడం గమనార్హం. ఎనిమిదో నెంబర్ బ్యాటర్ శశాంక్ సింగ్ (18) కాస్త పోరాడినా అది కూడా కాసేపే అయ్యింది. రెండో ఓవర్‌లో ప్రియాన్ష్ రెండు ఫోర్లతో టచ్‌లోకి రాగా.. తర్వాతి ఓవర్‌లో ప్రభ్‌సిమ్రన్ వరుసగా 4,6,4, ఆర్య 4తో పేసర్ వైభవ్ అరోరా 20 పరుగులిచ్చుకున్నాడు. ఆ సమయంలో 3 ఓవర్లలోనే 33 పరుగులతో అత్యంత పటిష్ఠంగా కనిపించిన కింగ్స్ జట్టు ఆ తర్వాత పేకమేడలా కుప్పకూలింది. నాలుగో ఓవర్‌లో ప్రియాన్ష్, కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ (0)ల వికెట్లు పడగొట్టి పేసర్ హర్షిత్ పంజాబ్‌ను తొలి దెబ్బ కొట్టాడు. ఆ వెంటనే ఇన్‌గ్లిస (2)ను వరుణ్ అవుట్ చేయగా.. ఆరో ఓవర్‌లో ప్రభ్‌సిమ్రన్ రెండు సిక్సర్లతో ధాటిని కనబర్చాడు. కానీ అదే ఓవర్ ఆరో బంతికి హర్షిత్‌కే ప్రభ్‌సిమ్రన్ చిక్కడంతో పవర్‌ప్లేలో పంజాబ్ 55/4తో కష్టాల్లో పడింది. ఆ తర్వాత స్పిన్నర్లు వరుణ్, సునీల్ నరైన్ చకచకా వికెట్లు తీయడంతో ఓ దశలో 86 పరుగులకే 8 వికెట్లు కోల్పోయింది. ఇలాంటి పరిస్థితిలో శశాంక్-బార్లెట్ (11) మధ్య తొమ్మిదో వికెట్‌కు 23 పరుగులు జత చేరడంతో స్కోరు వంద దాటింది. కానీ 16వ ఓవర్‌లోనే వీరిద్దరూ అవుట్ కావడంతో పంజాబ్ ఆట ముగిసింది.

## 11ఏళ్ల రికార్డ్ బ్రేక్ చేసిన ధోనీ



2025 ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ మళ్లీ విజయం రుచి చూసింది. వరుసగా ఐదు ఓటముల తర్వాత, సోమవారం లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌పైతో జరిగిన మ్యాచ్‌లో చెన్నై నెగ్గింది. లఖ్‌నవూ నిర్దేశించిన 167 పరుగుల టార్గెట్‌ను చెన్నై 19.3 ఓవర్లలోనే 5వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఈ క్రమంలోనే సీఎస్కే కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ ఖాతాలో అరుదైన రికార్డు చేరింది. ఈ మ్యాచ్‌లో 7వ స్థానంలో బ్యాటింగ్‌కు దిగి ధనాధన్ ఇన్నింగ్స్‌తో వింటేజ్ ధోనీని గుర్తుచేశాడు. 11 బంతుల్లోనే 26 పరుగులు (4 ఫోర్లు, 1 సిక్స్) తో ఔరా అనిపించాడు. అలా చెన్నై విజయంలో ధోనీ కీలక పాత్ర పోషించిన ధోనీకి 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డ్ లభించింది. ఈ క్రమంలోనే మహీ ఐపీఎల్‌లో 11 ఏళ్ల రికార్డును తిరగరాశాడు. ఐపీఎల్ చరిత్రలో 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు గెలుచుకున్న అతిపెద్ద వయస్కుడిగా రికార్డు సృష్టించాడు. సోమవారం మ్యాచ్ నాటికి ధోనీ వయసు 43 సంవత్సరాల 280 రోజులు. ఈ క్రమంలోనే మాజీ ప్లేయర్ ప్రవీణ్ తాంబే రికార్డును బ్రేక్ చేశాడు. అతడు 2014 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తూ, కోల్‌కతా నైట్‌రైడర్స్‌పై మ్యాచ్‌లో 42 సంవత్సరాల 208 రోజుల్లో 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డ్ గెలుచుకున్నాడు.కాగా, ఐపీఎల్‌లో ధోనికి ఇది 18వ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు. 2175 రోజుల తర్వాత ధోనీ ఈ అవార్డు అందుకున్నునాడు. చివరిసారిగా ధోనీ 2019లో దిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌లో ఈ అవార్డు గెలుచుకున్నాడు.

## మల్లీశ్వరిని చూసిదేశం గర్విస్తోంది

### ఎక్స్ వేదికగా ప్రధాని మోదీ ట్వీట్



వెయిట్‌లిఫ్టర్‌గా కరణం మల్లీశ్వరి సాధించిన విజయాలను చూసి దేశం గర్విస్తోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. యువ అథ్లెట్లకు మార్గనిర్దేశనం చేసేందుకు ఆమె చేసిన ప్రయత్నాలు ప్రశంసనీయమని మంగళవారం ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. యమునానగర్ పర్యటన సందర్భంగా ఒలింపిక్ పతక విజేత కరణం మల్లీశ్వరితో భేటీ అయినట్టు మోదీ తెలిపారు.

## భారత్- బంగ్లాదేశ్ మధ్య వన్డే సిరీస్

### షెడ్యూల్ ప్రకటించిన బీసీసీఐ

టీమ్ఇండియా ప్లేయర్లంతా ప్రస్తుతం ఐపీఎల్‌లో బిజీగా ఉన్నారు. మరో నెల రోజుల పాటు ఫ్రాంచైజీ లీగ్‌లోనే మన ఆటగాళ్లు ఉర్రూతలూగించనున్నారు. అయితే ఈ టోర్నమెంట్ తర్వాత భారత్ ఆయా దేశాలతో మూడు ఫార్మాట్ల క్రికెట్ ఆడాల్సి ఉంది. ఇందులో భాగంగానే ఆగస్టులో బంగ్లాదేశ్‌లో పర్యటించనుంది. ఈ టూర్‌లో వైట్ బాల్ సిరీస్ ఆడాల్సి ఉంది. ఈ నేపథ్యంలో బీసీసీఐ తాజాగా ఈ పర్యటన షెడ్యూల్ ప్రకటించింది. ఈ పర్యటనలో ఆతిథ్య బంగ్లాదేశ్‌తో టీమ్ఇండియా వన్డే, టీ20 సిరీస్‌ల్లో ఆడనుంది. కాగా, ఇరు దేశాల మధ్య సిరీస్ ఆగస్టు 17న ప్రారంభమై 31న ముగియనుంది. ఇందులో మూడు వన్డేలు, మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భారత్ పోటీపడనుంది. అయితే ఇంగ్లాండ్ పర్యటన తర్వాత ఈ సిరీస్‌లకు జట్లను ప్రకటించే అవకాశం ఉంది. అయితే ఐపీఎల్ ముగిసిన వెంటనే భారత్ జట్టు ఇంగ్లాండ్ పయనమవ్వనుంది. జూన్‌లో ప్రారంభం కానున్న ఈ పర్యటనలో భారత్ 5 మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్ ఆగస్టు 4న ముగుస్తుంది. ఈ సిరీస్ తర్వాత టీమ్ఇండియా బంగ్లాదేశ్‌లో పర్యటించనుంది. ఇదే ఏడాది అక్టోబర్, నవంబర్, డిసెంబర్‌లో టీమ్ఇండియా వరుసగా వెస్టిండీస్, సౌతాఫ్రికా జట్లతో మూడు ఫార్మట్ల సిరీస్‌లో తలపడనుంది.



**భారత్- బంగ్లాదేశ్ వన్డే షెడ్యూల్**

తొలి వన్డే - ఆగస్టు 17 (మీర్పూర్)
రెండో వన్డే - ఆగస్టు 20 (మీర్పూర్)
మూడో వన్డే - ఆగస్టు 23 (చిట్టగాంగ్)

భారత్- బంగ్లాదేశ్ టీ20 షెడ్యూల్

తొలి టీ20 మ్యాచ్ - ఆగస్టు 26 (చిట్టగాంగ్)
రెండో టీ20 మ్యాచ్ - 29 ఆగస్టు (మీర్పూర్)
మూడో టీ20 మ్యాచ్ - ఆగస్టు 31 (మీర్పూర్)

భారత్- ఇంగ్లాండ్ టెస్టు షెడ్యూల్

తొలి టెస్టు- జూన్ 20 నుంచి 24 వరకు
రెండో టెస్టు- జులై 02 నుంచి -06 వరకు
మూడో టెస్టు- జులై 10 నుంచి- 14 వరకు

## సాత్విక్ జోడీ వచ్చేసింది!

### 'సుదిర్మన్' ఫైనల్స్‌కు భారత జట్టు



న్యూఢిల్లీ: సుదిర్మన్ కప్ ఫైనల్స్‌కు భారత బ్యాడ్మింటన్ జట్టును మంగళవారం ప్రకటించారు. మెగా టోర్నీ ఈనెల 27 నుంచి చైనాలోని గ్జియామెన్‌లో జరుగనుంది. పీవీ సింధు, లక్ష్య సేన్ సారథ్యంలో మొత్తం 14 మందితో కూడిన భారత జట్టు ఈ పోటీల బరిలోకి దిగనుంది. మహిళల డబుల్స్‌లో ఏస్ జంట పుల్లెల గాయత్రి/ట్రీసా భుజం గాయం కారణంగా టోర్నీకి దూరమైంది. ఈ జోడీ గైర్హాజరుతో మహిళల డబుల్స్ బాధ్యతలను యువ జంట ప్రియ/శ్రుతి మోయనుంది. ఇక, గతనెల ఆల్ ఇంగ్లండ్ ఓపెన్ సందర్భంగా వెన్నునొప్పికి గురైన పురుషుల డబుల్స్ జోడీ సాత్విక్ సాయిరాజ్/చిరాగ్ శెట్టి మళ్లీ జట్టులోకి వచ్చేసింది. సాత్విక్ జంటకు బ్యాక్‌పగా హరిహరన్/రుబాన్ కుమార్ ద్వయాన్ని ఎంపిక చేశారు. పురుషుల సింగిల్స్‌లో లక్ష్య సేన్‌తో పాటు వెటరన్ హెచ్‌ఎస్ ప్రణయ్, మహిళల సింగిల్స్‌లో సింధుతో పాటు అనుపమ, మిక్స్‌డ్ డబుల్స్‌లో ధ్రువ్ కపిల/తనీషా బరిలోకి దిగనున్నారు.

# 5 కోట్లు కట్టండి!

## అజిత్ కొత్త సినిమా టీమ్ కు ఇళయరాజా నోటీసులు...



కోలీవుడ్ స్టార్ అజిత్ హీరోగా ఇటీవల విడుదలైన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' చిత్రం ఊహించని వివాదంలో చిక్కుకుంది. దిగ్గజ సంగీత దర్శకుడు ఇళయరాజా ఈ సినిమా నిర్మాతలకు తాజాగా లీగల్ నోటీసులు జారీ చేయడం తమిళ సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. తన అనుమతి లేకుండా చిత్రంలో పాటలను ఉపయోగించుకున్నారని ఆయన ఆరోపించారు.

గతంలో తాను స్వరపరిచిన మూడు ప్రఖ్యాత గీతాలను 'గుడ్ బ్యాడ్ అగ్లీ' చిత్రంలో తమ నుంచి ఎటువంటి ముందస్తు అనుమతి గానీ, హక్కులు గానీ పొందకుండా రీక్రియేట్ చేసి వాడుకున్నారని ఇళయరాజా నోటీసుల్లో పేర్కొన్నారు. ఇది కాపీరైట్ చట్టాలను స్పష్టంగా ఉల్లంఘించడమేనని తెలిపారు. ఈ ఉల్లంఘనకు గాను చిత్ర నిర్మాతలు తక్షణమే రూ. 5 కోట్ల నష్టపరిహారం చెల్లించాలని స్పష్టం చేశారు. అంతేకాకుండా, సినిమా నుంచి ఆ మూడు పాటలను వెంటనే తొలగించాలని, బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని కూడా ఇళయరాజా కోరారు.అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో, అజిత్ కథానాయకుడిగా 'గుడ్ బ్యాడ్ అగ్లీ' చిత్రం తెరకెక్కింది. యాక్షన్ కామెడీ జానర్‌లో రూపొందిన ఈ సినిమా ఏప్రిల్ 10వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఫర్వాలేదనే టాక్ తో ప్రదర్శితమవుతోంది. కాగా, ఇళయరాజా పంపిన లీగల్ నోటీసులపై 'గుడ్ బ్యాడ్ అగ్లీ' చిత్ర నిర్మాణ సంస్థ ఇంకా అధికారికంగా స్పందించలేదు.

# స్పెషల్ సాంగ్ లో కేథరిన్ హై గ్లామర్ ట్రీట్

గత కొన్నేళ్లుగా తెలుగు సినిమాల్లో బిజీగా ఉన్న కేథరిన్ త్రెసా, తాజాగా తమిళ పరిశ్రమలోకి మళ్లీ అడుగుపెట్టింది. హీరో, దర్శకుడు సుందర్.సి నటిస్తున్న తాజా సినిమా 'గ్యాంగర్స్' లో కేథరిన్ స్పెషల్ సాంగ్ లో మెరిసింది. 'కుప్పన్' అంటూ సాగే ఈ సాంగ్ ప్రస్తుతం సోషల్ మీడియాలో సెన్సేషన్ అవుతోంది. ఇటీవల తమన్నా, రాశి ఖన్నా కాంబినేషన్‌లో రూపొందిన అరణ్మణై 4 లో "అచ్చాచో" పాటకి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు ఆ ఫార్మూలాను సుందర్.సి మరోసారి వాడేలా కనిపిస్తున్నారు. గ్యాంగర్స్ లో వస్తున్న ఈ సాంగ్ లో కేథరిన్ తన గ్లామర్, ఎనర్జీతో ప్రేక్షకుల మనసు దోచేసింది. సుందర్.సి - వడివేలు కాంబినేషన్ తిరిగి వస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్న ఈ చిత్రానికి ఈ పాట మరింత క్రేజ్ తీసుకొచ్చింది. పాటలోని విజువల్స్ కలర్‌ఫుల్‌గా ఉండగా.. కేథరిన్ డాన్స్ మూవ్స్, ఎక్స్‌ప్రెషన్స్ ప్రత్యేకంగా నిలిచాయి.

ఇంతకాలంగా తమిళంలో కనిపించని ఈ బ్యూటీ.. మళ్లీ అక్కడి ప్రేక్షకుల హృదయాలను దోచేందుకు రెడీ అయ్యింది. మద్రాస్ సినిమాతో తమిళంలో ఎంట్రీ ఇచ్చిన కేథరిన్.. ఆ తర్వాత తెలుగు సినిమాల్లో మంచి గుర్తింపు పొందింది. ఈ సాంగ్ కోసం ప్రత్యేకంగా రిహార్సల్స్ చేసిన కేథరిన్, ఫిట్‌నెస్ పరంగా కూడా శ్రమించి తన ఫిజిక్‌ను మెయింటైన్ చేసింది.సంగీతం, కొరియోగ్రఫీకి సోషల్ మీడియాలో మంచి ఫీడ్‌బ్యాక్ వస్తోంది. ప్రేక్షకులు ఈ పాటను మళ్లీ మళ్లీ చూస్తున్నారంటే.. కేథరిన్ స్టెప్పుల మ్యాజిక్ పనిచేసిందని చెప్పొచ్చు. గ్యాంగర్స్ సినిమా ఏప్రిల్ 24న విడుదలకు సిద్ధంగా ఉంది. కేథరిన్ సాంగ్ ఈ సినిమా హైలైట్‌గా నిలవనుందని టాక్. ఇప్పటికే ఈ పాట వలన సినిమా మీద మరింత పాజిటివ్ బజ్ క్రియేట్ అయింది.బాక్సాఫీస్ వద్ద ఈ స్పెషల్ సాంగ్ ఎంతవరకు వర్కౌట్ అవుతుందో చూడాలి. తమిళ పరిశ్రమలో మళ్లీ తన స్థానం సంపాదించాలన్న కేథరిన్ ప్రయత్నానికి ఇది పాజిటివ్ స్టెప్ అనే చెప్పాలి. గ్యాంగర్స్ ద్వారా ఆమె తిరిగి అక్కడ ఫుల్ ఫామ్ లోకి వస్తుందేమో చూడాలి. అలాగే టాలీవుడ్ లో కూడా ఆమె మళ్ళీ పెద్ద సినిమాల్లో ఛాన్సులు అందుకోవాలని ప్రయత్నం చేస్తోంది.



# 'హిట్ 3' కి నా కుమారుడ్ని కూడా తీసుకెళ్లను: నాని

క్రైమ్ థ్రిల్లర్ చిత్రం 'హిట్ 3' ప్రమోషన్స్‌లో భాగంగా హీరో నాని మీడియా ముందు కీలక వ్యాఖ్యలు చేశారు. నాని, శ్రీనిధి శెట్టి హీరో హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రం మే 1న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో సోమవారం విశాఖపట్నంలో ట్రైలర్ లాంచ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం హైదరాబాద్‌లో ఈ చిత్రంపై మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మీడియా అడిగిన ప్రశ్నలకు నాని ఆసక్తికరంగా సమాధానాలు ఇచ్చారు. ఈ మూవీ క్రైమ్ థ్రిల్లర్ కావున పిల్లలకు చూపించవద్దని చెప్పడం తన బాధ్యత అని అన్నారు. తన కుమారుడిని కూడా ఈ సినిమాకు తీసుకువెళ్లనని పేర్కొన్నారు. ఈ సినిమా కారణంగా ఓ వర్గం ప్రేక్షకులు తగ్గితే మరో వర్గం ప్రేక్షకులు పెరుగుతారని అన్నారు.

దసరా మూవీలో కూడా వైలెన్స్ ఉందని, అయినా బ్లాక్‌బస్టర్ అయిన విషయాన్ని నాని గుర్తు చేశారు. ఈ సినిమా ట్రైలర్ చూస్తే వైలెన్స్ అనిపించవచ్చని కానీ సినిమా చూసేటప్పుడు ఇంత వైలెన్స్ ఏంటనే ఆలోచన రాదని, ప్రేక్షకులు కథలో లీనమవుతారని నాని చెప్పుకొచ్చారు.





# ఆ సీన్స్ చేసేటప్పుడు వణికి పోయా

తమిళ స్టార్ నటుడు విజయ్ సేతుపతి, టాలీవుడ్ డాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో ఓ సినిమా చేయనున్న సంగతి తెలిసిందే. ఉగాది రోజునే ఈ సినిమాను అనౌన్స్ చేశారు. పూరీ డైరెక్షన్ లో పూరీ కనెక్ట్స్ బ్యానర్ లో ఛార్మీ కౌర్, పూరీ ఈ సినిమాను నిర్మించనున్నారు. ఈ సినిమాను అనౌన్స్ చేసినప్పటి నుంచి ఆడియన్స్ నుంచి రకరకాల కామెంట్స్ వినిపిస్తున్నాయి.అసలు ఫామ్ లోని లేని, గత కొంతకాలంగా వరుస డిజాస్టర్లు మూట గట్టుకుంటున్న పూరీకి ఛాన్స్ ఎలా ఇచ్చారని విజయ్ సేతుపతిని అడుగుతున్నారు నెటిజన్లు. తాజాగా ఈ విషయమై సేతుపతి రెస్పాండ్ అయి మాట్లాడారు. పూరీ చెప్పిన కథ తనకు చాలా బాగా నచ్చిందని, డైరెక్టర్ల ట్రాక్ రికార్డు చూసి తాను సినిమాలను ఒప్పుకోనని, స్క్రిప్ట్ నచ్చితే సినిమా చేస్తానని సేతుపతి తెలిపారు.పూరీ చెప్పిన కథ లాంటి సినిమాలు తానెప్పుడూ చేయలేదని, కొత్త వాటికి ప్రాధాన్యం ఇస్తూ, గతంలో చేసిన తరహా కథలు రిపీట్ కాకుండా చూసుకునే క్రమంలో పూరీ తనకు కథ చెప్పారని, ఆ కథ నచ్చే సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చానని, జూన్ నుంచి సినిమా షూటింగ్ మొదలుకానున్నట్టు చెప్పిన సేతుపతి, ఆ సినిమాలో టబు లాంటి గొప్ప నటితో స్క్రీన్ షేర్ చేసుకోబోతుండటం ఆనందంగా ఉందన్నారు.ఇప్పటికే 50 సినిమాలు చేసిన సేతుపతి తాను ఇప్పటివరకు చేసిన సినిమాల్లో మహారాజా ఎంతో స్పెషల్ అని, అందులోని క్యారెక్టర్ చాలా కష్టమైనదని అన్నారు. అందులో పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలకు సంబంధించిన సీన్స్ చేసేటప్పుడు వణికిపోయానని, ఉప్పెన, సూపర్ డీలక్స్ సినిమాల్లోని క్యారెక్టర్లు కూడా కష్టమైనవేనని కానీ మహారాజా సినిమా స్పెషల్ అని దానికి కారణం రియల్ లైఫ్ లో తాను ఓ అమ్మాయికి తండ్రి కావడమేనని తెలిపారు.స్ట్రాంగ్ మెసేజ్ ఉన్న సినిమాలను చేయడమే తన బలమని చెప్తున్న సేతుపతి, ఆయన సినిమాల్లో ఎప్పుడూ వినోదంతో పాటూ సమాజానికి ఉపయోగపడే సందేశం ఉండాలని కోరుకుంటానని చెప్తున్నారు. ప్రస్తుతం మిస్కిన్ దర్శకత్వంలో ట్రైన్ సినిమాలో నటిస్తున్న యాక్షన్ మూవీతో పాటూ సేతుపతి చేతిలో పూరీ సినిమా, మరో రెండు తమిళ సినిమాలున్నాయి.

# రాజకీయాల నుంచి సినిమాల్లోకి ఒకే ఒక్కడు!

సినిమాల్లో సక్సెస్ అయిన తర్వాత రాజకీయల్లోకి వెళ్లిన నటులు ఎంతో మంది. ఎన్టీఆర్, కోట శ్రీనివాసరావు, బాబు మోహన్, మురళీ మోహన్, కృష్ణ, కృష్ణం రాజు, రోజా ఇలా చాలా మంది ఉన్నారు. వీళ్లంతా రాజకీయాల్లో మంచి పేరు సంపాదించారు. అటుపై చిరంజీవి కూడా ప్రజారాజ్యం పార్టీతో ప్రజల్లోకి వెళ్లారు కానీ సీఎం మాత్రం కాలేకపోయారు. ఎమ్మెల్యేగా, రాజ్యసభ సభ్యుడిగా కొన్నాళ్లు బాధ్యతలు వహించారు. అటుపై పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ స్థాపించి మంచి సక్సెస్ అయ్యారు.టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడితో చేతులు కలపడంతో పవన్ కళ్యాణ్‌కి సక్సెస్ వచ్చింది. ఇలా సినిమాల నుంచి రాజకీయాల్లోకి వెళ్లింది చాలా మంది. ఒక్క టాలీవుడ్ లోనే కాదు. బాలీవుడ్, కోలీవుడ్ , మాలీవుడ్ ఇలా చాలా పరిశ్రమల్లో నటులుగా సక్సెస్ అయిన తర్వాతే రాజకీయ నాయకులుగానూ సక్సెస్ అయ్యారు. అయితే రాజకీయాల నుంచి సినిమాల్లోకి వచ్చిన వారు మాత్రం ఒకే ఒక్కరు. అతడే జగ్గారెడ్డి. ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ లీడర్ గా ఉన్న జగ్గారెడ్డి రాజకీయంగా చాలా సీనియర్. ఆరంగంలో అపార అనుభవం సంపాదించారు. వివిధ పదువులు చేపట్టారు. అలాంటి నాయకుడి మనసు ఇప్పుడు సినిమాలు కోరుకోవడంతో 58 ఏళ్ల వయసులో నటుడిగా తెరంగేట్రం చేసారు. జగ్గారెడ్డిటైటిల్ తో తెరకెక్కుతోన్న చిత్రంలో జగ్గారెడ్డి మెయిన్ రోల్ పోషిస్తున్నాడు. ఈ చిత్రాన్ని రామానుజం తెరకెక్కిస్తున్నాడు.ఓయువ జంట ప్రేమ కథానేపథ్యంలో తెరకెక్కుతోన్న చిత్రమిది. ఆ యువ జంట ప్రేమకు అండగా నిలిచే పెద్ద తరహా పాత్రలో జగ్గారెడ్డి కనిపిస్తారు. అలాగని జగ్గారెడ్డిలో యూత్ యాంగిల్ ని టచ్ చేయలేదు అను కోవద్దు. వయసులో ఉన్నప్పుడు జగ్గారెడ్డి చేసిన అల్లరి కూడా సినిమాలో హైలైట్ అవుతుంది. జగ్గారెడ్డి వయసులో ఉన్న పాత్రను ఓ యువ నటుడు పోషిస్తున్నాడు. జగ్గారెడ్డి స్టూడెంట్ లైఫ్...లీడర్ గా ఎదిగిన విధానం ఇవన్నీ కూడా జగ్గారెడ్డిలో చూపించబోతున్నారు. ఇప్పటికే విడుదలైన జగ్గారెడ్డి పోస్టర్లకు మంచి రెస్పాన్స్ వస్తోంది.

